జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక :182 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 04 ఏప్రిల్ 2026






# నేటి నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు



**రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాలు**

**వెల్లడించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల**

కాకినాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది.. నేటి నుంచి రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళు ప్రారంభం కానున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలియజేశారు.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు పక్రియను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.ఇక, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. రైతులు తమ పంటకు సరైన ధర పొందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ధాన్యం నిల్వ మరియు రవాణా విషయంలో కూడా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసింది. మొత్తం 5.40 కోట్ల గోతాలను సిద్ధం చేసినట్లు, గోతాల కొరత రాకుండా మిల్లర్లతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిపారు. అలాగే ధాన్యం రవాణా కోసం 17,200 లారీలను జీపీఎస్ సదుపాయంతో సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మొత్తంగా, ఈసారి రబీ ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు ..



# 'పౌరులే దేవుళ్లు'

**పుదుచ్చేరిలో మోడీ భారీ రోడ్‌షో**

**ఎన్‌డిఎ అభ్యర్థుల తరపున ప్రచారం**

2లో..

పుదుచ్చేరి చేరుకున్న ప్రధానమంత్రికి బీజేపీ మద్దతుదారులు ఘనస్వాగతం పలికారు. 'జైశ్రీరామ్' 'భారత్ మాతా కీ జై' నినాదులు హోరెత్తించారు. ప్రధాన కాన్వాయ్‌పై పూలజల్లులు కురిపించారు. పుదుచ్చేరిలో ఎఐఎన్‌ఆర్‌సీ-బీజేపీ కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు విస్తృత ప్రచారం సాగిస్తున్న తరుణంలో మోదీ రోడ్‌షో

# మచిలీపట్నం ఘటనలో పోలీసులు తీరు దారుణం



**అక్రమ కూల్చివేతలు అడ్డుకుంటే కేసులా**

**మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు**

మచిలీపట్న్: మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటనలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కారణంగా రాష్ట్ర మాజీ మంత్రి పేర్ని నానిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. అయితే.. దీనిపై పేర్ని నాని స్పందించారు. గురువారం జరిగిన ఈ ఘటనపై జిల్లా పోలీస్ అధికార సంఘం అధినేత జయపాల్.. ప్రెస్‌మీట్లో మాట్లాడిన విధానాన్ని తప్పుబట్టారు. నిన్న జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియోను చూసి జయపాల్ మాట్లాడిఉంటే బాగుండేది. అక్కడ జరిగిన సంఘటన ఏమిటి? ఆయన ప్రెస్ మీట్లో మాట్లాడిందేమిటి.? వైసీపీ తరఫున శాసనసభ ఎన్నికల్లో పోటీచేసిన వ్యక్తి పేర్ని కిట్టు. ఆయనతో పాటు కార్పొరేటర్లు వచ్చి అండగా నిలబడ్డారు. గత ప్రభుత్వంలో ఏ పేదవాని ఇంటినీ మేం కూల్చలేదు. కానీ మున్సిపల్ అధికారులు ఇప్పుడు కొబ్బరితోటలను కూల్చడం ప్రారంభించారు. గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని తెలిపారు.. బాగుంది. కానీ అక్కడ ఏం జరిగిందో జయపాల్ తెలుసుకోకుండా.. బాడీ షేమింగ్ చేశారని ఎలా మాట్లాడారు? అసలు ఆ సీఐని మేమెక్కడా ఉదహరించలేదు. ఆయన పేరుతో ఏమీ అనలేదు. అయినా ఏకవచనంతో మీరు మాట్లాడవచ్చా?' అని పేర్ని నాని ప్రశ్నించారు. నా మీద, నా కొడుకు మీద అక్రమ కేసులు కట్టారు. కేవలం పబ్లిసిటీ కోసం ఎవరు ఎదిగారు? ఎవరు ఆరాటపడుతున్నారు? జయపాల్.. నాకు రాజకీయ పబ్లిసిటీ దేనికి? నేను ప్రజలకోసం పోరాటంచేసే వ్యక్తిని? కొందరు పోలీసులు భయంలేకుండా తప్పులు చేస్తున్నారు. మీలా అందరూ మంచి వ్యక్తులు లేరు. పోలీస్ వ్యవస్థ మారింది.



# బిఆర్ఎస్,బిజెపికి కాలం చెల్లింది

**బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు**

**బిజెపిలో రాముడి రాజకీయం**

**ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది**

**ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్**

2లో..

బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు.



# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్

**తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం**

**ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

2లో..

గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు.

**వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం**
**మహబూబ్‌నగర్‌లో దొడ్డి కొమురయ్యకు హరీష్ నివాళి**



2లో..

# కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం
కెసిఆర్ లాగే అబద్దాల ప్రచారం అందుకున్న రేవంత్
తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా
ఇది క్షమించరాని మహాపరాథం...
ప్రజలను మోసం చేసే యత్నం
సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి



2లో..

# కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

రేవంత్ రెడ్డి దిగిపోవాలని కోరుకుంటున్నారు
మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



2లో..

# పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం

పార్టీ నాకు అప్పగించిన బాధ్యత ఇదే
తమిళనాడు బిజెపి నేత అన్నామలై



# కవిత పార్టీ టిఆర్ఎస్ అవుతుందా?

**పాతపార్టీతో కొత్తగా వస్తామనడంలో ఆంతర్యం**

**రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఈ విషయమై చర్చ**

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కవిత తెలవిగా అడుగులు వేస్తున్నట్లుగా ఉంది. టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించుకోవడం ద్వారా రాజకీయంగా సులువుగా ప్రజల్లోకి వెళ్లడానికి మార్గం సుగమం చేసుకుంటున్నారని ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థం అవుతోంది. కెసిఆర్ వదులుకున్న టిఆర్ఎస్‌నే సొంతం చేసుకుని తెలంగాణ శక్తిగా ఎదగాలని చూస్తున్నట్లు అర్థం అవుతోంది. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఖాళీగా ఉందని.. దానిని ఎవరైనా వాడుకోవచ్చునని చెప్పారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్ పని చేస్తోందన్నారు. పార్టీ ఆవిర్భావం రోజు.. అమరవీరుల స్తూపం వద్దకు వెళ్తామని పేర్కొన్నారు. తాను స్థాపించ బోయే పార్టీకి పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం ప్రకటించారు. అలాగే టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉందని కూడా అన్నారు. దీనిని బట్టి కవతి పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి అవుతుందన్న ఊహాగానాలు వస్తున్నాయి. ఇకపోతే తమకు ప్రధాన శత్రువు అధికార కాంగ్రెస్ పార్టీనే అని స్పష్టం చేశారు. శు క్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో కల్వకుంట్ల కవిత ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తమ పార్టీ ప్రొ. జయశంకర్ సిద్దాంతాల ప్రకారమే నడుస్తుందన్నారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని పేర్కొన్నారు. గుంపు మేస్త్రీ గుంట నక్కలు దోస్తులంటూ సీఎం రేవంత్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై కవిత పరోక్ష విమర్శలు చేశారు. సిద్ధిపేట అసెంబ్లీ నియోజకవర్గం మహిళా రిజర్వేషన్‌గా చేస్తే.. ఆ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగుతానన్నారు. గజ్వేల్ మహిళా రిజర్వేషన్ వచ్చినా పోటీ చేసే అంశాన్ని ఆలోచిస్తానని తెలిపారు. సీఎం రేవంత్.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసి ఆ పార్టీని ఓడించారని.. అలాగే ప్రస్తుతం కేరళలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అంటున్నారని.. కానీ అసలు సిటీని చంపకుంటే చాలని కవిత చరకలంటించారు. మొత్తంగా కవిత రాజకీయ పార్టీ బహుశా టిఆర్ఎస్ అవుతుందని భావించాలి.



2లో..

# ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్

**వారు ఇక్కడ నాలుగేసి పెళ్లిళ్లు చేసుకోకుండా అడ్డుకట్ట**

**అసోం ఎన్నికల ప్రచారంలో అమిత్ షా**

మోదీ నాయకత్వంలో తొలిసారి గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు అయిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి చేయలేదని, మోదీ వచ్చాక పరిస్థితి మారిందని, ద్రౌపది ముర్ము దేశానికి తొలి పౌరురాలు అయ్యారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతున్నారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు.



2లో..

# భారత నౌకాదళ అమ్ములపొదిలో మరో అస్త్రం

**అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం**

**విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మచిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ (ఎనిటతిజీని ఔజీలా) వర్గాలు పేర్కొన్నాయి.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# బిఆర్ఎస్,బిజెపికి కాలం చెల్లింది



మంచిర్యాల: తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్ గా నడుస్తోందన్నారు. బీజేపీ రాష్టాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదన్నారు. కేంద్రం లాభాల్లో ఉన్న సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. 12 ఏండ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్. ఇందిగాంధీ నుంచి రాహుల్ వరకు పేదల కోసం పనిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. దోచుకున్న సొత్తులో వాటాల గొడవలతో ఆ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మహేశ్ కుమార్ గౌడ్. ఈ కర్యాక్రమంలో మంత్రి వివేక్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం



నారాయణపేట:గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు.గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు. నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయలేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు.

# కేరళంలో రేవంత్ అబద్దాల ప్రచారం



హైదరాబాద్: కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోవడం మోసమైతే.. అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసం. తప్పుడు ప్రచారం, అబద్దాలు చెప్పడం ప్రజలను దగా చేయడమేని అన్నారు. తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?. ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?. నిరుద్యోగ భృతి ఎక్కడ?. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి?. ఇవన్నీ చేయకపోయినా.. గ్యారెంటీలు అమలు చేశామని కేరళంలో రేవంత్ రెడ్డి చెప్పడం ఎంత పెద్ద మోసమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మకండి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలను మోసం చేశాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవినీతి మరింత పెరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు. ఉపన్యాసాలు ఇవ్వమని పిలుస్తున్నారు కానీ ఓట్లు మాత్రం పడవని అందరికీ తెలుసున్నారు. 2014కి ముందు బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం ముంపు ప్రాంతాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందని పేర్కొన్నారు. విభజన చట్టంలో ఉన్న అంశాలు కాంగ్రెస్, యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే జరిగాయి. దీనికి బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ విషయంలో మేము పూర్తిస్థాయి దర్యాప్తు కోరుతున్నాం.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక మేడిగడ్డ లేదా కొన్ని పిల్లర్ల విషయంపై మాత్రమే మాట్లాడుతున్నారు. ప్రాజెక్టు మొత్తంగా సీబీఐ విచారణకు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో ఉంది. పూర్తి నిజాలు బయటకు రావాల్సి ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, కేసీఆర్ కుటుంబంపై కేసులు పెడతామన్నారు. జైలుకు పంపుతామని, రూ.లక్ష కోట్లు వసూలు చేస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకూ ఒక్క కేసులోనూ చర్యలు తీసుకోలేదు. మరి ఆ ఆరోపణలు ఏమయ్యాయి?, దర్యాప్తు ఎక్కడికి పోయింది?. ఇప్పుడు తమ అసమర్థతను దాచుకోవడానికి బీజేపీపై నెపం వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీగా బాధ్యత కాంగ్రెస్‌దే. వేరే వాళ్లపై నెట్టడం కాదు, తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అమలు చేయాల్సిన ప్రజాస్వామ్య బాధ్యతా ఆ ప్రభుత్వానిదే' అని కిషన్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

జగిత్యాల: కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొంటుందని కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. జగిత్యాలలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా ఏ పార్టీలో చేరాలనేదానిపై నిర్ణయం తీసుకుంటానని జీవన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌ను వీడిన తర్వాత జగిత్యాలలో తొలిసారిగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకపోవడం, పునరుద్ధరించకపోవడం రేవంత్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలోనే మార్పు రావాలనే పరిస్థితి వచ్చిందన్నారు. భాజపా, బీఆర్ఎస్ నాయకులకు తనపై ఉన్న అభిమానానికి జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు జీవన్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలని కేటీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన.. నిత్యం జనంలోనే ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న జీవన్ రెడ్డి.. గులాబీ పార్టీలో చేరితే స్థానికంగా బీఆర్ఎస్‌కు మంచి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్

గువాహటి: చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి తో అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అస్సాంలోని గోల్‌పాడాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, తిరిగి తాము అధికారంలోకి వస్తే అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గిరిజనాభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సమగ్ర మ్యాప్ సిద్ధం చేశారని అమిత్‌షా తెలిపారు. దీనిని ముందుకు తీసుకువెళ్లి, సమర్ధవంతంగా అమలు చేయాలంటే బీజేపీకే ప్రజలు ఓటు వేయాలని కోరారు. మోదీ నాయకత్వంలో తొలిసారి గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు అయిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి చేయలేదని, మోదీ వచ్చాక పరిస్థితి మారిందని, ద్రౌపది ముర్ము దేశానికి తొలి పౌరురాలు అయ్యారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతున్నారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. యూసీసీ నుంచి ఆదివాసీ ప్రాంతాలను మినహాయిస్తామని చెప్పారు. పొరుగున్న ఉన్న మేఘాలయాలో చొరబాటుదారులు ఇటీవల గరో హిల్స్ అటానమస్ జిల్లా కౌన్సిల్‌లో గిరిజన మహిళలను పెళ్లాడి రాజకీయ పలుకుబడిని సంపాదించే ప్రయత్నం చేశారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని అమిత్‌షా చెప్పారు. అస్సాంలో తమకు మరో ఐదేళ్లు అధికారం ఇస్తే యూజీసీని అమలు చేయడంతో పాటు చొరబాటుదారుల నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అస్సాంలో శాంతిని బీజేపీ పునరుద్ధరించిందని, కాంగ్రెస్ తిరిగి వచ్చినా, కొన్ని సీట్లలో నెగ్గినా కూడా తిరిగి రాష్ట్రంలో అస్థిరత నెలకొంటుందని హెచ్చరించారు.

# పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం

చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో తన పేరు లేకపోవడంపై బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అన్నామలై స్పందించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల తరఫున ప్రచారం చేయడమే తన పాత్ర అని, అది తన బాధ్యత అని చెప్పారు. కన్నూరులో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో అన్నామలై పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతానికి తమిళనాడులో పోటీ చేసే పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం కొనసాగించడమే తనకు అప్పగించిన బాధ్యత అని చెప్పారు. ప్రస్తుతం పుదుచ్చేరి, కేరళలో ఈనెల 7వ తేదీ వరకూ ప్రచారం ఉంటుంది. 7వ తేదీ నుంచి 23 వరకూ తమిళనాడులో బీజేపీ, ఎన్డీయే అభ్యర్థులందరి తరఫున ప్రచారంలో పాల్గొంటాను. పార్టీ అప్పగించిన బాధ్యత ఇది. దానికి పూర్తి న్యాయం చేస్తాను' అని అన్నామలై చెప్పారు. కన్నూరులో బీజేపీ అభ్యర్థి సి.రఘునాథ్ తరఫున ఆయన ప్రస్తుతం ప్రచారం సాగిస్తున్నారు. ఎన్డీయే కూటమితో సంప్రదింపుల అనంతరం తమిళనాడులో పోటీ చేసే 27 మంది అభ్యర్థుల జాబితాను బీజేపీ శుక్రవారం విడుదల చేసింది. తమిళనాడు బీజేపీలో 'సింహం'గా పేరున్న కె.అన్నామలైకి ఈ జాబితాలో చోటులేకపోవడం చర్చనీయాంశమైంది. అయితే అన్నామలై మాత్రం అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ప్రకటించిన అభ్యర్థులకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో అభినందనలు తెలిపారు. డీఎంకేపై విమర్శలు గుప్పించారు. బీజేపీ కార్యకర్తగా బీజేపీ, ఎన్డీయే అభ్యర్థుల విజయానికి పాటుపడతానని చెప్పారు. పార్టీ అభ్యర్థుల జాబితాను కూడా ఆయన తన ట్వీట్‌కు జతచేశారు. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# తెలంగాణలో ఏం చేశారని కేరళం ప్రచారం వెళ్లారు

## సిఎం రేవంత్ రెడ్డిపై కిషన్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్: కేరళ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి భాజపాపై తప్పుడు ఆరోపణలు చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిలో ఎన్ని నెరవేర్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏం చేశారని, కేరళలో రేవంత్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ చేసిన తరహాలోనే రేవంత్‌రెడ్డి కూడా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బీసీలకు మేం అన్యాయం చేశామని అంటున్నారు.. బీసీలకు కాంగ్రెస్ ఏం చేసిందో రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసగించింది కాంగ్రెస్ పార్టీయేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు కేరళలో గొప్పలు పలుకుతున్న రేవంత్.. భవిష్యత్‌లో తెలంగాణలోనూ అదే తరహా మాటలు చెప్పే ప్రమాదముందని అన్నారు.

# 'పౌరులే దేవుళ్లు'



పుదుచ్చేరి: జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్‌డిఎకు మద్దతు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుదుచ్చేరిలో శుక్రవారంనాడు భారీ రోడ్‌షో నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి, పాండిచ్చేరి హోం మంత్రి ఎ.నమశ్శివాయం సైతం ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు. అజంతా సిగ్నల్ పాయింట్, కామరాజ్ విగ్రహం-రాజా థియేటర్ సిగ్నల్ మధ్య సుమారు రెండు కిలోమీటర్ల మేర గంటసేపు రోడ్‌షో జరిగింది. సాంస్కృతిక ప్రదర్శనలు, సాంప్రదాయ నృత్యాలు ముందుకు సాగగా, బీజేపీ కార్యకర్తలు, అల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌స్) కార్యకర్తలు పార్టీ జెండాలతో పెద్దఎత్తున పాల్గొన్నారు. దీనికి ముందు, పుదుచ్చేరి చేరుకున్న ప్రధానమంత్రికి బీజేపీ మద్దతుదారులు ఘనస్వాగతం పలికారు. 'జైశ్రీరామ్' 'భారత్ మాతా కీ జై' నినాదులు హోరెత్తించారు. ప్రధాన కాన్వాయ్‌పై పూలజల్లులు కురిపించారు. పుదుచ్చేరిలో ఎఐఎన్ఆర్‌సీ -బీజేపీ కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు విస్తృత ప్రచారం సాగిస్తున్న తరుణంలో మోదీ రోడ్‌షోతో ప్రచారం మరింత ఊపందుకుంది. ఇటీవల పుదుచ్చేరి బీజేపీ కార్యకర్తలతో వర్చువల్ షోలోనూ మోదీ పాల్గొని వారిని మరింత ఉత్సాహపరిచారు. ఈ ఎన్నికల్లో సీట్ల పంపకాల్లో భాగంగా ఏఐఎన్ఆర్‌సీ 16 స్థానాల్లోనూ, బీజేపీ 10 స్థానాల్లోనూ పోటీ చేస్తున్నాయి. కూటమిలో ఇతర భాగస్వాములుగా ఉన్న అన్నాడీఎంకే, లాట్చియ జననాయగ కట్చి (ఎల్‌జేకే) చెరో రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం



విశాఖపట్నం: భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ (ఎనిటతిజీని ఔజీలా) వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు.149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు.ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబోరేటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు. 2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్ అరిఘాట్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది. ఈ జలాంతర్గాములు శత్రువుల కంటపడకుండా నెలల తరబడి సముద్రగర్భంలో ఉంటాయి.

# ఎమ్మెల్యే అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బుట్టా రేణుక అసత్య ఆరోపణలు సరి కాదు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవస్వామి

**నందవరం( ఉదయం న్యూస్ )**

ఒకే రాష్ట్రం ఒకే రాజధాని నినాదం తో అమరావతి రాజధాని బిల్లు ను లోకసభ,రాజ్యసభ లో బిల్లు ఆమోదించడం పై మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవస్వామి హర్షం వ్యక్తం చేశారు. స్వగృహం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలంటే రాజధాని అవసరం అని చంద్రబాబు ప్రజా రాజధాని గా అమరావతి ని ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు ముక్కలు ఆట ఆడి రాజధాని నాశనం చేశారని ఏదేవా చేశారు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చాక రాజధాని బిల్లు ను లోకసభ, రాజ్యసభ లో బిల్లు ఏమోదించడం పై ఆమోదం పై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ఓర్వలేకనే మాజీ ఎంపీ బుట్టా రేణుక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శిస్తూ



రూపొందించిననియోజకవర్గ ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీసేలా మాజీ ఎంపీ బుట్టా రేణుక నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు.కేవలం రాజకీయ ఉనికి కోసమే ఆమె చేనేత సొసైటీ అంశాన్ని తెరపైకి తెచ్చి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు.ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి పదవిలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల అభివృద్ధి కోసం,వారికి రావాల్సిన బకాయిలు మరియు కొత్త పథకాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని నాయకులు గుర్తు చేశారు.ఎమ్మెల్యేకు పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక, పస లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని బుట్టా రేణుక చూస్తున్నారని వారు విమర్శించారు.సొసైటీ అభివృద్ధి: గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేత సొసైటీల బలోపేతానికి ఎమ్మెల్యే కృషి చేస్తుంటే, వాటిపై అసత్యాలు ప్రచారం చేయడం కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

“జయ నాగేశ్వర్ రెడ్డి హయాంలో చేనేత కార్మికులకు జరుగుతున్న మేలు కళ్ళముందే కనిపిస్తోంది. వాస్తవాలు తెలుసుకోకుండా బుట్టా రేణుక మాట్లాడటం ఆమె స్థాయికి తగదు.ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమం మండల సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, లచ్చప్ప, సొసైటీ డైరెక్టర్ భీమ శేఖర్, మైనార్టీ షరీఫ్ , తిప్పరాజు చేనేత కార్మికులు బుగిడే పొంపయ్య,శంకర్, తిమ్మన్న,చిదిగే కుమార్, చాకలి శీను, వెంకటేష్, మల్ల,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అమరావతి ఉద్యమానికి చారిత్రాత్మక విజయం ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలపడంతో రాజధానిపై కమ్ముకున్న అనిశ్చితి, చీకట్లు పూర్తిగా తొలగిపోయాయని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బద్వేలు పట్టణంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సంబరాలు నిర్వహించారు. అమరావతికి వెలుగులు వచ్చినట్లుగా సంకేతంగా దీపాలు వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.,“ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రాత్మకమైన రోజు. ఐదున్నర కోట్ల మంది ప్రజల ఆకాంక్ష మేరకు అమరావతి ఇక శాశ్వత రాజధానిగా నిలవనుంది” అని



అన్నారు.అమరావతి నిర్మాణానికి రైతులు తమ సొంత భూములను త్యాగంగా సమర్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ, గత ప్రభుత్వ కాలంలో రాజధాని అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. ప్రజలు ఇప్పటికే ఆ పరిస్థితులను అర్థం చేసుకుని తగిన తీర్పు ఇచ్చారని తెలిపారు.ఇకపై ఎలాంటి రాజకీయ మార్పులు వచ్చినా అమరావతిని ఎవరూ కదిలించలేరని, ఇది రాష్ట్ర ప్రజల సంకల్పమని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గం తరఫున దేశ ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ మంత్రి శ్రీ నారా లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బద్వేలు రూరల్ నియోజకవర్గంగా పోరుమామిళ్ల

**వచ్చే ఎన్నికల నాటికి బద్వేలు అసెంబ్లీ జనరల్ కానుందా ?**

**గత 25 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వ్ ఉన్న బద్వేలు**

**పార్లమెంట్ కేంద్రంగా ప్రొద్దుటూరు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




ఇప్పటివరకు ఏడు మండలాలతో కలిసి ఉన్న బద్వేలు నియోజవర్గం పునర్ విభజన తో ప్రత్యేకంగా బద్వేలు రూరల్ పేరుతో పోరుమామిళ్ల కేంద్రంగా మరో నియోజకవర్గం ఏర్పాటు అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి బద్వేల్ నియోజకవర్గం లో బద్వేలు పోరుమామిళ్ల కలసపాడు అట్లూరు బి కోడూరు కాశినాయన గోపవరం మండలాలు ఉన్నాయి ఇప్పుడు పోరుమామిళ్ల కేంద్రంగా బద్వేల్ ఏర్పాటు కానున్నట్లు సమాచారం రాజకీయ విశ్లేషకులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు ఉమ్మడి కడప జిల్లాలో ప్రస్తుతం 10 అసెంబ్లీ నియోజకవర్గాలు కడప రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి ఇప్పుడు అసెంబ్లీ స్థానాల సంఖ్య 15 కు పెరగవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు అందులో పోరుమామిళ్ల ఎర్రగుంట్ల లక్కిరెడ్డిపల్లె కడప గ్రామీణ నియోజకవర్గంతో పాటు మరో నియోజకవర్గం ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది బద్వేలు రూరల్ నియోజకవర్గ పోరుమామిళ్ల కేంద్రంగా ఏర్పాటు అయ్యే పోరుమామిళ్ల మండలం బి కోడూరు కాశి నాయన కలసపాడు మండలాలతోపాటు మైదుకూరు నియోజకవర్గంలోని బ్రహ్మంగారి మఠం మండలం కూడా కలిసే అవకాశం ఉంది ఇక బద్వేలు నియోజకవర్గం లో బద్వేలు గోపవరం అట్లూరు మండలాలు ఉండనున్నాయి నియోజకవర్గ విభజనపై ఆశావాహులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు గత 25 సంవత్సరాలుగా బద్వేల్ అసెంబ్లీ రిజర్వు స్థానంగా ఉంది విభజన జరిగితే బద్వేల్ అసెంబ్లీ జనరల్ అవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు

**పార్లమెంట్ కేంద్రంగా ప్రొద్దుటూరు**

పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కడప జిల్లాలోని రాజకీయ ఉత్సాహవంతుల్లో ఎక్కడలేని విధంగా పరుగులు పెట్టిస్తుంది ప్రస్తుతం కడప జిల్లాలో పులివెందుల జమ్మలమడుగు బద్వేలు కడప ప్రొద్దుటూరు మైదుకూరు కమలాపురం ఉన్నాయి తాజా నిర్ణయం ప్రకారం రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు పెంపు

దమాషా ప్రకారం చూస్తే రెండు నుంచి మూడు అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉంది తాజా నిర్ణయం ప్రకారం ఎర్రగుంట్ల కడప గ్రామీణ పోరుమామిళ్ల కొత్త నియోజకవర్గాలు రానున్నాయి 1.50 లక్షలు ఓట్లు ఉండేలా కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది దీంతో కడప కడప గ్రామీణ నియోజకవర్గాలు ఏర్పాటు అవకాశాలు ఉన్నాయి అవసరమైతే సిద్ధవటం మండలాన్ని కడప గ్రామీణ నియోజకవర్గంలో కలిపే అవకాశం ఉంది ప్రతిపాదిత, ఎర్రగుంట్ల నియోజకవర్గం కింద ఎర్రగుంట్ల ముదునూరు వీరుపు నాయుడు పల్లె తొండూరు కొండాపురం సింహాద్రిపురం మండలాలను చేర్చే అవకాశం ఉంది మూడోది ఏర్పాటు చేస్తే బద్వేలు మైదుకూరు పొద్దుటూరు నుంచి అవకాశం ఉంది పోరుమామిళ్ల పొద్దుటూరు గ్రామీణ నియోజకవర్గాలు ఏర్పాటు అయ్యే అవకాశాలు లేకపోలేదు రాష్ట్రంలో పెరిగే పార్లమెంట్ స్థానాలను పరిగణలోకి తీసుకుంటే కడప జిల్లా నుంచి ఒక నియోజకవర్గానికి అవకాశం ఉంది పట్టణ ప్రాథమిక జనాభా ఓట్ల సంఖ్యను బట్టి ప్రొద్దుటూరు పార్లమెంటు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఇప్పటికే జిల్లాలో కడప కింద కడప రాజంపేట ప్రతిపాదిత కడప గ్రామీణ కమలాపురం బద్వేలు నియోజకవర్గాలు వచ్చే వీలు ఉంది ప్రొద్దుటూరు పార్లమెంట్ పరిధిలోకి పులివెందుల ప్రతిపాదిత ఎర్రగుంట్ల మైదుకూరు జమ్మలమడుగు పొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గాలు వచ్చే అవకాశం ఉంది విభజన జరిగితే పెరిగే స్థానాల్లో తమ అదృష్టం ఎలా ఉందో చూసుకోవచ్చు అని

ప్రధాన పార్టీలకు చెందిన వారు ఎంతో ఆశపడుతున్నారు

**ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్**

పార్లమెంట్ నియోజక వర్గంగా ప్రొద్దుటూరు..!కడప జిల్లాలో కొత్తగా పెరుగనున్న మూడు అసెంబ్లీ నియోజక వర్గాలుకడప రూరల్, పోరుమామిళ్ళ, ఎర్రగుంట్ల అసెంబ్లీ నియోజక వర్గాలుగా ఏర్పడే అవకాశం ప్రస్తుతం జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి కడప పార్లమెంట్ నియోజకవర్గం ఒక్కటి మాత్రమే ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో అసెంబ్లీ స్థానాలు కడప రూరల్, ఎర్రగుంట్ల, పోరుమామిళ్ల ఏర్పడితే వీటి సంఖ్య 10కి చేరుతుంది. ఇదే జరిగితే పార్లమెంటు స్థానం సైతం ఒకటి పెరుగుతుంది. ప్రొద్దుటూరు కేంద్రంగా ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, బద్వేలు, పోరుమామిళ్ల కలిసి పార్లమెంట్ నియోజకవర్గం అవుతుందని చర్చించుకుంటున్నారు. కడప, కమలాపురం, మైదుకూరు, పులివెందుల కడప పార్లమెంట్ నియోజకవర్గంగా కొనసాగే అవకాశం ఉందని అంటున్నారు. ఇవన్నీ ఊహాగానాలే, నియోజకవర్గాల పునర్విభజన జరగాలంటే మరికొంతకాలం వేచి చూడాల్సి ఉంది.

# సర్వాయి పల్లెలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి**

మైదుకూరు మున్సిపాలిటీ పదవ వార్డు సర్వాయిపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతోపాటు స్థానిక కౌన్సిలర్ సుబ్బారెడ్డి ఇతర నాయకులు తదితరులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ఘనంగా స్వాగతం పలికి గ్రామంలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు వేద పండితులు ఆశీర్వచనము లు అందజేశారు .అనంతరం అభయాంజనేయ స్వామి దేవాలయానికి పునాదిరాయివేసి ఆలయ నిర్మాణ పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు.. ఈ సందర్భంగా

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను శాలువా,



పూలమాల తలపాగా తో గ్రామ ప్రజలతోపాటు టిడిపి నాయకులు సుబ్బారెడ్డి తదితరులు ఘనంగా సత్కారం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వ్యవసాయ సంఘ ఉపాధ్యక్షుడు ధనపాల జగన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, రాష్ట్ర కనీస వేతనాల సంఘం డైరెక్టర్, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, చాపాడు మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మైదుకూరు మండల అధ్యక్షుడు భీమయ్య, బ్రహ్మంగారిమఠం టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ వీరనారాయణరెడ్డి శ్రీనివాసులు కిషోర్ పాలమూబు తదితర నేతలు పాల్గొన్నారు.

# గజ్వేల్, సిద్దిపేటలో ప్రశాంతంగా హనుమాన్ జయంతి వేడుకలు: పటిష్ట బందోబస్తు మధ్య ముగిసిన శోభాయాత్రలు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా,ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా గజ్వేల్ మరియు సిద్దిపేట పట్టణాలలో భారీ ఎత్తున శోభాయాత్రలు నిర్వహించబడ్డాయి.



వేడుకల సందర్భంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ముందస్తు ప్రణాళికతో పోలీసులు విస్తృతంగా బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహించారు. శోభాయాత్రల కారణంగా సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను సక్రమంగా మళ్లించడం జరిగింది.ర్యాలీలు సాగిన మార్గాల్లో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు.శాంతి భద్రతలను కాపాడటంలో సహకరించిన ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది మరియు ప్రజలకు కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నిలిచిన ఆరోగ్య శ్రీ సేవలు...

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**ఆంధ్ర ప్రదేశ్, ఉదయం న్యూస్**






జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ప్రభుత్వంతో ఆస్పత్రి యాజమాన్యాల చర్చలు విఫలం.

రాష్ట్రంలో ఎన్‌టిఆర్ వైద్య ఆరోగ్య శ్రీ సేవలు నిలిచాయి. నెట్‌వర్క్ ఆస్పత్రులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించక పోవడంతో ఆంధ్రప్రదేశ్ స్పెషాల్టీ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆషా, బుధవారం నుంచి సేవలను నిలిపివేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు ఆగిపోయాయి. దీంతో వైద్యం అందక పోవడంతో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు అని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు. ఆస్పత్రులు సేవలను కొనసాగింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం బుధవారం మధ్యాహ్నం ఆషా నాయకులతో చర్చలు జరిపింది. వైద్యారోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ ఆధ్వర్యాన ఎన్‌టిఆర్ వైద్య సేవ కార్యాలయంలో ఈ చర్చలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం, ఆషా మధ్య సమన్వయం రాకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి. తమకు మొత్తం రూ.3 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని ఆషా నాయకులు సమావేశంలో వెల్లడించారు. చెల్లిస్తామని ప్రభుత్వం గతేడాది హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. ఈ బకాయిలకు తోడు మూడు నెలల నుంచి మరింత పెరిగాయని, దీంతో ఆస్పత్రుల మనుగడే కష్టంగా మారిందని వివరించారు. ఒకపక్క బకాయిలు చెల్లించకుండా, మరోపక్క యూనివర్సల్ హెల్త్ స్కీం అంటూ పదేపదే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తోందని, ఇది సరైన విధానం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. పాత పథకంలోని బకాయిలు చెల్లించకుండా కొత్త పథకాన్ని ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. పేరుకుపోయిన బకాయిల్లో తొలుత రూ.1000 కోట్ల వరకు చెల్లిస్తామని కార్యదర్శి సౌరబ్ గౌర్ అసోసియేషన్ నాయకులతో చెప్పినట్లు తెలిసింది. మరో మూడు నెలల్లో మరో రూ.1000 కోట్లు విడుదల చేస్తామని అన్నట్లు సమాచారం. అయితే ఆషా నాయకులు..ప్రభుత్వ ప్రతిపాదలను తిరస్కరించారు. గతంలో జరిగిన చర్చల సందర్భంలో కూడా ప్రభుత్వం ఇలానే మాట ఇచ్చిందని నాయకులు పేర్కొన్నారు. తమకు లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తొలుత విడుదల చేస్తామన్న రూ.1000 కోట్లు జమయ్యే వరకు సేవలను నిలిపివేస్తామని చెప్పారు. మిగిలిన బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారో స్పష్టమైన తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న హెల్త్ యూనివర్సిల్ పాలసీపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం దీనిని మూడు నెలలపాటు నిలిపివేసింది.

ప్రభుత్వంతో జరిగిన చర్చలపై ఆషా కార్యవర్గం విడిగా సమావేశమైంది. ప్రభుత్వం ప్రతిపాదనలు ఇతర అంశాలపై చర్చించి తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది అని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# మునగ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన: పోషక విలువలు

**అధికంగా ఉన్న కూరగాయలలో ఒకటిగా భావించబడుతుంది:**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



డాక్టర్. యమున తెలుపుతూ అసాధారణమైన ఆరోగ్య ప్రయోజనాల వల్ల శతాబ్దాలుగా ఇది సంప్రదాయ ఆహారాల్లో వైద్యంలో కీలక పాత్ర పోషిస్తోంది.అత్యవసర విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు,మరియు వృక్ష ఆధారిత ప్రోటీన్‌తో నిండిన మునగ ఆధునిక శాస్త్రం నిర్ధారించే చాలా ముందే

ఒక సహజ సూపర్‌ఫుడ్‌గా గుర్తింపు పొందింది.మునగ చెట్టులోని ప్రతి భాగం పోషక విలువ కలిగి ఉన్నప్పటికీ,ప్రత్యేకంగా మునగకాయలు, మరియు ఆకులు అత్యంత పోషకసాంద్రత కలిగి ఉంటాయి.వీటిలో విటమిన్ సి. విటమిన్ ఏ,కాల్షియం, పొటాషియం, ఇనుము, మాగ్నీషియంపుష్కలంగా ఉంటాయి.అలాగే మునగలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు

వాపును తగ్గించడంలో,రోగ నిరోధక శక్తిని పెంచడంలో,ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి శరీరాన్ని కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. దీంతో దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఇది ఎంతో ఉపయోగకరం.

మునగ యొక్క గొప్ప ప్రయోజనాల్లో ఒకటిహానికరమైన స్టిమ్యులెంట్లపై ఆధారపడకుండా శక్తి, ఉత్సాహాన్ని పెంచడం.ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో,హృదయ ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో,జీర్ణక్రియను సరిచేయడంలో,ఎముకలను బలపరచడంలో సహాయపడుతుంది.

అలసట, పోషక లోపాలు,లైఫ్‌స్టైల్‌కు సంబంధించిన ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికిమునగ ఒక సహజ పునరుజ్జీవకంలా పనిచేస్తుందిమరియు జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది.

# భక్తులకు చల్లని త్రాగునీరు అందించేందుకు..భీమేశ్వర ఆలయంలో చలివేంద్రం ప్రారంభం

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు చల్లని త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన జల ప్రసాద కేంద్రం ప్లాంట్ ద్వారా కూలర్లకు నల్లల ద్వారా త్రాగునీరు అందిస్తూ భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నారు.



అలాగే సేవా వాలంటీర్ల సహకారంతో అవసరమైన ప్రాంతాల్లో కూల్ బబుల్స్ ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా నీరు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నటరాజ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆలయ ఈవో రమాదేవి ప్రారంభించారు.

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లోని ఇతర ప్రాంతాల్లో కూడా అవసరాన్ని బట్టి మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఈవో తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు, అలాగే విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి త్రాగునీరు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సేవా వాలంటీర్లు పాల్గొన్నారు.

# నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ భూములు టిడిపి కార్యాలయానికి కేటాయించడంపై భగ్గుమన్న వైసీపీ

**నంద్యాల ఏప్రిల్ 3:- ఉదయం న్యూస్ ప్రతినిధి**

అధికార దాహానికి అడ్డూఅదుపు లేదా? టీడీపీ భూదాహంపై వైసీపీ ఫైర్.రైతుల నోళ్లు కొట్టి పార్టీ ఆఫీసులు కడతారా? – వైసీపీ నిలదీతభగ్గుమన్న నంద్యాల వైసీపీ: మార్కెట్ యార్డ్ భూముల్లో టీడీపీ ఆఫీసా? మండిపడుతున్న నేతలు.

నంద్యాలలో రాజకీయ సెగ రాజుకుంది. రైతుల సంక్షేమం కోసం కేటాయించిన మార్కెట్ యార్డ్ భూములను టీడీపీ కార్యాలయానికి ధారాదత్తం చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూదాహానికి తెరలేపిందని వారు విమర్శిస్తున్నారు. నంద్యాల నూనెపల్లెలోని వ్యవసాయ మార్కెట్ యార్డు భూముల కేటాయింపు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. కోట్లాది రూపాయల విలువైన 2 ఎకరాల భూమిని టీడీపీ కార్యాలయం కోసం కేటాయించడంపై వైఎస్సార్సీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష టిడిపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.. రైతుల కోసం ఉన్న మార్కెట్ యార్డ్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి ఇవ్వడం దారుణమన్నారు. ఎకరాకు కేవలం ఏడాదికి 1,000 రూపాయలకే లీజుకు ఇవ్వడం వెనుక మతలబు ఏంటని



ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని 33 ఏళ్ల పాటు అప్పనంగా అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. "నంద్యాలలో టీడీపీ నేతల భూదాహం ఏ స్థాయికి చేరిందంటే.. రైతులకు దక్కాల్సిన మార్కెట్ యార్డ్ స్థలాన్ని కూడా వదలడం లేదు. నూనెపల్లె మార్కెట్ యార్డ్ పరిధిలోని 2 ఎకరాల స్థలాన్ని టీడీపీ ఆఫీసు కోసం కేటాయించడం రైతులను వంచించడమే అన్నారు. ఎకరాకు వెయ్యి రూపాయల లీజు అంటే అది ప్రభుత్వ ఆస్తిని దోచిపెట్టడం కాదా అని సూటిగా ప్రశ్నించారు? దీనిపై మేము న్యాయపోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంపై రైతులు కూడా ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి జీవోలు జారీ చేయడంపై వైఎస్సార్సీపీ పోరాటం ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. కూటమి సర్కార్‌పై శిల్పా ఫైర్ అయ్యారు.

నంద్యాల అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శ చేశారు. శిల్పా కుటుంబంపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తీవ్రంగా ఖండించారు. సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం వల్ల నష్టపోయేది పేదలేనని ఆయన హెచ్చరించారు. రెండేళ్లు గడిచినా నంద్యాల అభివృద్ధి శూన్యమని, కేవలం సాకులు చెపుతూ కాలం గడుపుతున్నారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారంలో తమపై వస్తున్న విమర్శలను శిల్పా రవి రెడ్డి తిప్పికొట్టారు. శిథిలావస్థలో ఉన్న కాంప్లెక్స్ లను నిబంధనల మేరకే లీజుకు తీసుకున్నామని, వాటిని తామే మరమతులు చేసుకున్నామని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి శిల్పా సహకార్ బ్యాంక్, మినరల్ వాటర్ ప్లాంట్లు, రైతు సమాఖ్య వంటి సేవా కార్యక్రమాలను ఆపాలని హుకుం జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలు నిలిపివేస్తే శిల్పా కుటుంబానికి వచ్చే నష్టం ఏమీ లేదని.. నష్టపోయేది పేద ప్రజలే అని గుర్తుంచుకోవాలన్నారు. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత కొత్తగా ఒక్క భవనాన్ని కూడా నిర్మించలేదని శిల్పా విమర్శించారు. నేటికీ కలెక్టరేట్ =ూ=ూ భవనాల్లోనే కొనసాగుతోందని, వైసీపీ హయాంలో నిర్మించిన భవనాలే నేటికీ దిక్కని గుర్తు చేశారు. నందమూరి నగర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయలేదని, ఉర్దూ కళాశాల, టీటీడీ కళ్యాణ మండపం భవనాలు ప్రారంభానికి నోచుకోలేదని విమర్శించారు.

# వైభవంగా అవధూత నరసింహస్వామి ఆరాధన మహోత్సవం

**బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా బ్రహ్మంగారిమఠం నందు పోలేరమ్మ గుడి సమీపాన శ్రీశ్రీశ్రీ అవధూత నరసింహస్వామి దేవాలయం నందు ధర్మకర్తశ్రీ స్వర్గస్తులు బుక్కసముద్రం జగదీశ్వర్ రెడ్డి వారి సతీమణి పార్వతమ్మ ఆధ్వర్యంలో శ్రీ అవధూత నరసింహస్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా గుడి నిర్వహణలో పార్వతమ్మ మాట్లాడుతూ వచ్చిన భక్తులకు స్వామి దర్శనం తో పాటు తీర్థప్రసాదాలు అందించడం జరుగుతుందని అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం కొండువారు పల్లె గ్రామానికి చెందిన పీరయ్య ఏర్పాటు చేశారని ఆమె తెలిపారు , బ్రహ్మంగారిమఠం చుట్టూ బీడీ ముక్కలు ఏరుకుంటూ తిరుగుతూ ఆయన నోటి వాక్కుతో ఎవరికి ఏమి చెప్పినా అది ఖచ్చితంగా జరుగుతుందని మండల ప్రజలు చెప్పుకుంటూ ఉంటారు,

అవధూత నర్సింహస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా జరిపిస్తున్నాం కమిటీ ఆధ్వర్యంలో భజనలు, పల్లకి సేవలు నిర్వహించారు. అవధూత అంటే లౌకిక బంధాలను తెంచుకున్న, ఆత్మానుభూతి పొందిన జీవన్ముక్తుడు, సాక్షాత్తు బ్రహ్మ స్వరూపుడు. అని అర్థం అయితే ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి గ్రామ ఉత్సవం ఉంటుందని ఆమె తెలిపింది

ఈ కార్యక్రమంలో వేలాది భక్తులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా వేడుకుంటున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యత్తపు పెద్దగురెడ్డి , చిన్న గురువు రెడ్డి , గురయ్యా , పీరయ్య రమణయ్య తోపాటు సగిలి ఓబయ్య, నాగి పోగు చెన్నయ్య, చెంద్రాయుడు, భక్తులు ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు

# స్మశాన వాటిక ప్రారంభించిన ఎమ్మెల్యే

**మైదుకూరు ఉదయం ప్రతినిధి**



మైదుకూరు మండలం వనిపెంట గ్రామపంచాయతీలో స్మశాన వాటిక ప్రారంభోత్సవము గౌరవనీయులు మైదుకూరు శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారిచే ప్రారంభించబడినది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే వీ శ్రీధర్ నాయుడు మండల టిడిపి ఇన్చార్జి భీమయ్య, వనిపెంట టిడిపి నాయకులు ఇస్మాయిల్ గారు వివిధ గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, వనిపెంట గ్రామ ప్రజలు ఉపాధి ఏపీఓ రామచంద్రారెడ్డి జేఈ ప్రతాప్ , టెక్నికల్ అసిస్టెంట్ విశ్వనాథరెడ్డి , సురేష్, రమేష్, భైరవ , కొండారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది

# జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

గుడ్ ఫ్రైడే అంటే ఏమిటి?



గుడ్ ఫ్రైడే అనేది క్రైస్తవుల పండుగ. యేసు సిలువ వేయబడిన మరణాన్ని గుర్తుచేసుకుంటూ జరుపుకుంటారు. ఇది పవిత్ర వారంలో పాటించే క్రైస్తవులకు ధ్యానం మరియు సంతాప దినం. ఇది ఈస్టర్ ఆదివారం ముందు శుక్రవారం వస్తుంది.

**గుడ్ ఫ్రైడే వెనుక ఉన్న చరిత్ర**

గుడ్ ఫ్రైడే

యేసు సిలువ వేయబడిన రోజును గుర్తుచేసుకునేందుకు గుడ్ ఫ్రైడే జరుపుకుంటారు. ఈ రోజున యేసు సిలువ వేయబడ్డాడని క్రైస్తవులలో విస్తృతంగా నమ్ముతారు. శిలువ వేయబడిన మూడు రోజుల తర్వాత యేసు పునరుత్థానం ఈస్టర్‌గా జరుపుకుంటారు .

క్రైస్తవ మతంలో, యేసు మరణించిన రోజు, ఆయన ప్రపంచంలోని పాపాలను తనతో పాటు మోసుకున్నాడని మరియు ఆయన త్యాగం కారణంగా ప్రజలు విముక్తి పొందారని మరియు మరణానంతరం స్వర్గానికి చేరుకోగలరని నమ్ముతారు. యేసు శిలువ వేయడం మరియు మరణం ఆయన త్యాగం మరియు మానవులు చేసిన అన్నిపాపాలకు క్షమాపణను సూచిస్తుంది.

**గుడ్ ఫ్రైడే ఎలా జరుపుకుంటారు**

అతిపెద్ద స్మారక కార్యక్రమం వాటికన్ నగరంలో జరుగుతుంది, ఇక్కడ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాథలిక్కుల కోసం కొలోసియం వెలుపల పోప్ శిలువ మార్గాన్ని పఠిస్తున్న దృశ్యాన్ని చూడటానికి ప్రజలు గుమిగూడారు. ఆకాశంలో టార్చిలైట్లతో కూడిన భారీ శిలువ వెలుగుతుంది మరియు విశ్వాసులు తమ సొంత కొవ్వొత్తులను పట్టుకుంటారు.కాథలిక్కులు చర్చిలలో ఉపవాసం ఉండి ప్రార్థనలు చేయడం ద్వారా ఈ రోజును పాటిస్తారు. యేసు సిలువపై సిలువ వేయబడిన సమయంలో మధ్యాహ్నం సేవలు జరుగుతాయి. క్రైస్తవులు యేసు చేసిన త్యాగాలను మరియు మొత్తం మానవాళి మంచి కోసం చివరి గంటలలో ఆయన అనుభవించిన బాధను గుర్తుచేసుకోవడం ద్వారా ఆయనను గౌరవిస్తారు. కొన్ని చర్చిలు శిలువ పూజను కూడా పాటిస్తాయి. ఇది క్రైస్తవులు తమ విశ్వాసాన్ని ధృవీకరించడానికి సిలువ ముందు మోకరిల్లే ఒక చిన్న ఆచారం.లండన్‌లో ప్రతి సంవత్సరం గుడ్ ఫ్రైడే రోజున ట్రఫాల్గర్ స్క్వేర్‌లో శిలువ వేయడం వర్ణించే ఒక ప్యాషన్ నాటకం ప్రదర్శించబడుతుంది. 90 నిమిషాల ఈ నాటకాన్ని చూడటానికి వేలాది మంది గుమిగూడతారు, ఇది ప్రజలకు తెరిచి ఉంటుంది మరియు పూర్తిగా ఉచితం. బెర్ముడాలో, యేసు ప్రయాణం లేదా స్వర్గానికి ఆరోహణను పోలి ఉండే గాలిపటాలను ఎగురవేయడంలో ప్రజలు పాల్గొంటారు.కొన్ని చర్చిలు, ముఖ్యంగా మెక్సికో మరియు బెల్జియంలోనివి నలుపు లేదా ముదురు రంగులతో కప్పబడి ఉంటాయి. జీసస్ జన్మస్థలంగా పరిగణించబడే జెరూసలేంలో, క్రైస్తవులు యేసు సిలువ వేయడానికి దారితీసిన మార్గాన్ని అనుసరిస్తారు, యేసు మోసిన శిలువకు సమానమైన సిలువను (కొన్నిసార్లు అదే బరువు ఉంటుంది) మోసుకెళ్తారు. ఐర్లాండ్‌లో, ఈ రోజున మద్యం అమ్మడం నిషేధించబడింది.

# నంద్యాల జిల్లాలో పలు పోలీసు స్టేషన్ ల పరిధిలలో దొంగతనాలకు పాల్పడిన ముద్దాయి అరెస్ట్.

**15 లక్షల విలువచేసే బంగారు వెండి నాగాలతో పాటు నగదు స్వాదినం.**

**నంద్యాల ఏప్రిల్ 3:- ఉదయం న్యూస్ ప్రతినిధి**

ముద్దాయి వివరాలు





షేక్ బాబావలి, తండ్రి షేక్ కరీముల్లా, వయస్సు 25 సంలు, వైఎస్ఆర్ నగర్, ఇంటి నెంబర్ 25-450-2దీ-109, నంద్యాల మండలం, నంద్యాల జిల్లా.రికవరీ చేసిన సొత్తు వివరాలు98 గ్రాముల బంగారు నగలను, 400 గ్రాముల వెండి వస్తువులను మరియు 54,500/-నగదు,

మొత్తం విలువ సుమారు 15 లక్షలు స్వాదినం చేసుకోవడం జరిగింది.?2025 వ సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలలో అనగా నంద్యాల తాలూకా ,బండిఆత్మకూరు,రేవనూరు,సంజామల,గడివేముల,బేతంచర్ల,అవుకు మొదలగు పోలీసు స్టేషన్ ల పరీదులలో దొంగతనాలకు పాల్పడుతూన్న నేరస్తుల గురుంచి నిఘా ఉంచాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పిఎం. జావలి ఆల్ఫోన్స్ ఆద్వర్యంలో నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య సిసిఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ నిఘా ఉంచడం జరిగింది నందమూరి నగర్ రోడ్, నాగులకట్ట దగ్గర వున్న టీ జంక్షను వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి నంబర్ ప్లేట్ లేని పల్సర్ మోటార్ సైకల్ వస్తు పోలీసు వారిని చూసి మోటార్ సైకల్ ను తిప్పుకొని పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని పట్టుకొని విచారించడం జరిగింది.ఇతడు జల్సాలకు అలవాటుపడి పలు పోలీసు స్టేషన్ ల పరీదులలో దొంగతనాలు చేస్తూ తప్పించుకొని తిరుగుతు ఉండేవాడు.?ఈ సందర్బంగా నంద్యాల జిల్లా ఎస్పి నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య సి సి ఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ నంద్యాల తాలూకా పిఎస్ సిబ్బంది, రవికుమార్, గంగాధర్ మరియు సి సి ఎస్ సిబ్బంది ఇబ్రహిం, మలిక్ బాష, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, గంగారం మరియు కృష్ణమ నాయుడు లను ప్రత్యేకముగా అభినందించడమైనది.

# వైభవంగా కోన వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**ఉదయం ప్రతినిధి ఏప్రిల్ 03 సి.బెళగల్**



మండల పరిధిలోని కృష్ణదొడ్డి గ్రామంలో కొండపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా శుక్రవారం ఉదయం స్వామివారి రథోత్సవ కార్యక్రమం వేలాది మంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవాన్ని చూడడానికి మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి రథోత్సవ కార్యక్రమాన్ని కన్నుల విందుగా తిలకించారు. శుక్రవారం తిరునాళ్ల కార్యక్రమాలలో భాగంగా పారువేట, గజ వాహనాల కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి .బెలగల్ మండల పోలీస్ శాఖ నిరంతరం నిఘా కార్యక్రమాలు చేపట్టారు ఆలయ కమిటీ తెలిపిన విధంగా నేడు వృషభాలకు గిరక పందాలు, నిర్వహించబడతాయని ఆసక్తి గలవారు తమ వృషభ రాజములుతో పోటీలో పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు.



# క్రీడాకారులకు నగదు ప్రోత్సాహం...

మైలవరం,:- గొల్లపూడి లోని నారాయణ ఒలంపిడ్ స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరిచారు. తనిష్క్ అనే విద్యార్థి ఏపీ స్టేట్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ ఛాంపియన్ షిప్ లో బాలుర విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. మరొక విద్యార్థి ఎం జ్యోతి శివ స్మరణ్ ఏపీ స్టేట్ సబ్ జూనియర్ బాలికలు మరియు బాలుల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో బాలుర విభాగంలో మూడవ స్థానంలో నిలిచి కౌశ్య పథకం సాధించారు. క్రీడాకారులు స్మరణ్ తనిష్కలను నారాయణ స్కూల్ క్లస్టర్ ప్రిన్సిపాల్ ఏ శివరామకృష్ణ,హై స్కూల్ కోఆర్డినేటర్ శశిధర్, ప్రిన్సిపాల్ మాధవి లత, అకాడమిక్ డీన్ జగదీశ్వరి, ఏవో వాసంతి, వారి చేతులు మీదుగా నగదు ప్రోత్సాహం అందించి విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం విజయం సాధించటం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ మాధవి లత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కే నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# శిలువ మరణం ద్వారా రక్షణ



ప్రకాశం :-కురిచేడు ఏసు క్రీస్తు శిలువ మరణం ద్వారా మాణవాలికి రక్షణ లభించిందని కురిచేడు మండల పాష్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,పొట్లపాడు సియోను ప్రార్థనా మందిరం వ్యవస్తాపకులు రెవరెండ్ షేక్ ఖాశీం తెలిపారు.గుడ్ ఫ్రైడే సందర్భంగా మండలంలోని అన్ని చర్చిలలో క్రైస్తవ సహోదరులు ప్రత్యేక ప్రార్థనలునిర్వహించారు.మధ్యహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు ఈ ప్రార్థనలు ఎంతో ఘణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ మానావాళికి ప్రేమ శాంతి కరుణ దయ గుణాలతో పాటు ఒకరిఎడల ఒకరు ప్రేమ కలిగి ఉండాలనే సత్యాన్ని బోధించారని,ఎన్నో అద్భుతమైన క్రియలు చేసి మనకొరకు కల్వరి సిలువలో ప్రాణం పెట్టి రక్షణ అనుగ్రహించినట్లు వివరించారు.ఏసుక్రీస్తు శిలువలో మరణిస్తు పలికిన ఏడు మాటలు క్రైస్తవులు కలిగి ఉండాలన్నారు.గత41 ఒక్కరోజులుగా ఉపవాస దీక్షలు చేపట్టిన క్రైస్తవులు తమ ఉపవాసాన్ని నేడు ముగించారు.

# ఏప్రిల్ 4న మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



ఏప్రిల్ 4 వ తేదీన రుద్రవరం మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు1 సచివాలయంలో శనివారం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఈవో వడ్డె రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి రాంబాబు ఆదేశాల మేరకు మార్కెట్ వేలంపాటలను నిర్వహిస్తున్నామన్నారు. వారం సంత మార్కెట్ కు రూ1 లక్ష రూపాయలు, దినసరి మార్కెట్కు రూ 50,000 చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంపాటల్లో పాల్గొనవచ్చునారు. వేలం పాటలు అధికారుల ఆదేశాల అనుసారము నిబంధనల ప్రకారం నిర్వహిస్తామన్నారు.

# బాధితులకు రక్షణ కల్పించండి. జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ).

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ పట్టణంలో జేఏసీ కార్యాలయంలో, జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ ఆళ్లగడ్డ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ రుద్రవరం మండలం నక్కల దీన్నే గ్రామంలో షేక్ దస్తగిరి భాష అతని భార్యపై అదే గ్రామానికి చెందిన ఇరిగెల సుభాష్ రెడ్డి, ఇరిగేల ధనలక్ష్మి, ఇరిగేల మద్దిలేటిరెడ్డి, ఇరిగేలా తొలిసమ్మ, ఇరిగేలా అంకాలమ్మ అనేవారు బాధితుల ఇంటిపక్కనే ఉంటూ వీరిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దాడికి కూడా పాల్పడుతూ కులం పేరుతో దూషిస్తు దుర్భాషలాడుతున్నారన్నారు. వీరికి న్యాయం చేయాలన్నారు పోలీసు వారికి అనేకమార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదన్నారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి నరసయ్య యాదవ్ లు పాల్గొని వీరికి న్యాయం జరిగే వరకూ తాము పోరాటం చేస్తామన్నారు.

# ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా ?

పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్దాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పుటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్÷–ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికైనందుకు నేడు సన్మాన కార్యక్రమం

**మైదుకూరు ఉదయం ప్రతినిధి**



04/04/2026 శనివారం ఉదయం 9 గంటలకు కాజీపేట మండలం చెముళ్లపల్లె పంచాయతీ జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికైనందున ఆ గ్రామ సర్పంచ్ గారికి మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ శెట్టిపల్లె రఘురామి రెడ్డి గారి చేతులమీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు..... కావున నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా మైదుకూరులోని పార్టీ ఆఫీసుకు చేరాలని కోరుకుంటున్నామని శుక్రవారం ఒక ప్రకటన ద్వారా వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మన్, మైదుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రఘురాం రెడ్డి పేర్కొన్నారు.అనంతరం పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా ఉన్న బి.ఆర్. నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన ఉపయోగిస్తున్న భాష తిరుమల పవిత్రతను రోజురోజుకీ దిగజార్చుతున్నాయి.పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, తిరుమల పవిత్రతను కాపాడే దిశగా, బి.ఆర్. నాయుడుని వెంటనే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ, మైదుకూరు పరిధిలో నంద్యాల రోడ్డున గల శ్రీనగరం దగ్గర ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 11 గంటలకు మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారి చేతులమీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం దేవాలయం వెలుపల మీడియాతో సమావేశం నిర్వహిస్తారు...

కావున నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.....

# అపదలో ప్రాణదాతగా 108 సేవలు

## గత 3 నెలల్లో 9,183 మంది గుండెపోటు బాధితులకు పునర్జన్మ

## కాలంతో పోటీపడి ప్రాణాలు కాపాడుతున్న 108 అత్యవసర సేవలు

అమరావతి,:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భవ్య హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 108 అత్యవసర సేవలు అత్యంత వేగంగా స్పందిస్తూ ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అత్యంత ప్రమాదకరమైన గుండెపోటు కేసుల్లో సమయానుకూలంగా స్పందించి, గత మూడు నెలల కాలంలోనే 9,183 మంది బాధితులను మృత్యువు అంచున నుంచి కాపాడటం ఒక విశేష విజయంగా నిలిచిందని 108 సేవల విభాగం వెల్లడించింది. 108 అంబులెన్స్ సేవలు కేవలం రవాణా వ్యవస్థ కాకుండా, అత్యవసర వైద్య సేవల మొబైల్ విస్తరణగా పనిచేస్తూ, ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. సమగ్ర ప్రీ-హాస్పిటల్ కేర్, శిక్షణ పొందిన సిబ్బంది, ఆధునిక సాంకేతికత, 24/7 వైద్య పర్యవేక్షణతో 108 సేవలు ప్రజలకు భరోసానిచ్చే ప్రాణదాతగా నిలుస్తున్నాయి.

గుండెపోటు వచ్చిన తర్వాత తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారు. ఈ సమయంలో సరైన వైద్యం అందితే ప్రాణాలను రక్షించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. ఈ కీలక సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది వేగంగా స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్‌లోనే ప్రాథమిక అత్యవసర చికిత్స అందించడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడుతున్నారు.108 అంబులెన్స్ సేవలు కేవలం రోగులను ఆసుపత్రికి తరలించడమే కాకుండా, ఆసుపత్రికి చేరుకునేలోపే ప్రాణరక్షక వైద్య సేవలను అందిస్తున్నాయి. శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ రోగి పరిస్థితిని అంచనా వేసి, ఆక్సిజన్ అందించడం, జూ= చేయడం, రక్తపోటు నియంత్రణ, బేసిక్ లైఫ్ సపోర్ట్ వంటి అత్యవసర చర్యలను వెంటనే ప్రారంభిస్తారు.ప్రైవేట్ అంబులెన్స్‌లతో తేడా 108 ప్రత్యేకత ప్రైవేట్ అంబులెన్స్‌లు ప్రధానంగా రవాణాపైనే దృష్టి సారిస్తే, కూటమి ప్రభుత్వంలో 108 సేవలు పూర్తి స్థాయి వైద్య సేవలను అందించే మొబైల్ ఎమర్జెన్సీ యూనిట్‌గా పనిచేస్తున్నాయి. వైద్య పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది, రియల్ టైమ్ వైద్య మార్గదర్శకంతో 108 సేవలు ప్రజలకు మరింత భరోసాను కల్పిస్తున్నాయి.

**అత్యవసర ప్రసూతి సేవలు ప్రాణాలను కాపాడుతున్న సేవలు**

తీవ్ర గర్భధారణ పరిస్థితుల్లో ఆసుపత్రికి చేరుకునేలోపే ప్రసవం అవసరమైన సందర్భాల్లో, 108 జుమీలు అంబులెన్స్‌లోనే సురక్షితంగా డెలివరీ నిర్వహించగల నైపుణ్యం కలిగి ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇది మరింత ప్రాణరక్షకంగా నిలుస్తోంది.అత్యవసర పరిస్థితుల్లో జుమీలు ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్‌లో ఉన్న వైద్యులతో (జు=జూ) నిరంతరం సంప్రదిస్తూ, రోగికి అవసరమైన చికిత్సను అందిస్తారు. ఇది రోగి పరిస్థితిని మరింత మెరుగుపరచడంలో కీలకంగా మారుతోంది.

24/7 వైద్య పర్యవేక్షణ ఒ సాంకేతిక ఆధారం

108 సేవల్లో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉంటారు. అంబులెన్స్‌లలో అమర్చిన డోమ్ కెమెరాల ద్వారా రోగి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, వైద్యులు సూచనలు ఇవ్వడం వల్ల సమయానుకూల నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతోంది. ఈ విధానం అత్యవసర వైద్య సేవల్లో ఒక ఆధునిక ముందడుగా మారాయి. అత్యాధునిక వైద్య పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది, సమర్థవంతమైన కాల్ సెంటర్ వ్యవస్థ సమన్వయంతో పనిచేస్తూ బాధితులకు ప్రాథమిక చికిత్స అందించి, సమీప ప్రాంతాల మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు సురక్షితంగా తరలిస్తున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయి స్పందన**

గత మూడు నెలల్లో అందిన వేలాది అత్యవసర కాల్స్‌లో గుండెపోటుకు సంబంధించిన 9,183 కేసుల్లో వేగంగా స్పందించి ప్రాణాలను కాపాడటం 108 సేవల సమర్థతకు నిదర్శనం. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సమానంగా సేవలు అందించడం విశేషం.

ప్రజలకు విజ్ఞప్తి

ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధికంగా చెమటలు పట్టడం వంటి గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా 108 నంబర్‌కు కాల్ చేయాలి. సమయానికి తీసుకున్న నిర్ణయం ప్రాణాలను కాపాడగలదు.

అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్‌లు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటాయని, ఈ ఉచిత సేవలను ప్రజలు నిరభ్యంతరంగా వినియోగించుకోవాలని మీడియా సమన్వయకర్త కోరారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే పూజలకు తరలిరండి... మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి

**తుగ్గలి:ఉదయం న్యూస్: పత్తికొండ**



పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయములో శనివారం ఉదయం 9 గంటలకు మాజీ శాసన సభ్యురాలు, వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి చెరుకులపాడు శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగే పూజలకు వైఎస్ఆర్సిపి శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ఉన్న వి.ఆర్ నాయుడు పరాయి మహిళల పట్ల వ్యవహరించిన తీరుపట్ల ఆయనను తొలగించేందుకు చంద్రబాబు నాయుడుకు దేవుడు బుద్ధి చెప్పాలని ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.కావున మండల పరిధిలోని గల వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు అందరూ హాజరై పత్తికొండ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుగ్గలి మండల అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి తెలియజేశారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ భూములు టిడిపి కార్యాలయానికి కేటాయించడంపై భగ్గుమన్న వైసీపీ....

**అధికార దాహానికి అడ్డూఅదుపు లేదా?**
**టీడీపీ భూదాహంపై వైసీపీ ఫైర్.**
**రైతుల నోళ్లు కొట్టి పార్టీ ఆఫీసులు కడతారా?**
**మార్కెట్ యార్డ్ భూముల్లో టీడీపీ ఆఫీసా?**
**మండిపడుతున్న నేతలు.**



నంద్యాలలో రాజకీయ సెగ రాజుకుంది. రైతుల సంక్షేమం కోసం కేటాయించిన మార్కెట్ యార్డ్ భూములను టీడీపీ కార్యాలయానికి ధారాదత్తం చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూదాహానికి తెరలేపిందని వారు విమర్శిస్తున్నారు. నంద్యాల నూనెపల్లెలోని వ్యవసాయ మార్కెట్ యార్డు భూముల కేటాయింపు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. కోట్లాది రూపాయల విలువైన 2 ఎకరాల భూమిని టీడీపీ కార్యాలయం కోసం కేటాయించడంపై వైఎస్సార్సీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష టిడిపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.. రైతుల కోసం ఉన్న మార్కెట్ యార్డ్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి ఇవ్వడం దారుణమన్నారు. ఎకరాకు కేవలం ఏడాదికి 1,000 రూపాయలకే లీజుకు ఇవ్వడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని 33 ఏళ్ల పాటు అప్పనంగా అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. "నంద్యాలలో టీడీపీ నేతల భూదాహం ఏ స్థాయికి చేరిందంటే.. రైతులకు దక్కాల్సిన మార్కెట్ యార్డ్ స్థలాన్ని కూడా వదలడం లేదు. నూనెపల్లె మార్కెట్ యార్డ్ పరిధిలోని 2 ఎకరాల స్థలాన్ని టీడీపీ ఆఫీసు కోసం కేటాయించడం రైతులను వంచించడమే అన్నారు. ఎకరాకు వెయ్యి రూపాయల లీజు అంటే అది ప్రభుత్వ ఆస్తిని దోచిపెట్టడం కాదా అని సూటిగా ప్రశ్నించారు? దీనిపై మేము న్యాయపోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంపై రైతులు కూడా ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి జీవోలు జారీ చేయడంపై వైఎస్సార్సీపీ పోరాటం ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. కూటమి సర్కార్‌పై శిల్పా ఫైర్ అయ్యారు. నంద్యాల అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శ చేశారు. శిల్పా కుటుంబంపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తీవ్రంగా ఖండించారు. సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం వల్ల నష్టపోయేది పేదలేనని ఆయన హెచ్చరించారు. రెండేళ్లు గడిచినా నంద్యాల అభివృద్ధి శూన్యమని, కేవలం సాకులు చెపుతూ కాలం గడుపుతున్నారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు షాపింగ్ కాంప్లెక్స్ వ్యవహారంలో తమపై వస్తున్న విమర్శలను శిల్పా రవి రెడ్డి తిప్పికొట్టారు. శిథిలావస్థలో ఉన్న కాంప్లెక్స్ లను నిబంధనల మేరకే లీజుకు తీసుకున్నామని, వాటిని తామే మరమతులు చేసుకున్నామని స్పష్టం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి శిల్పా సహకార్ బ్యాంక్, మినరల్ వాటర్ ప్లాంట్లు, రైతు సమాఖ్య వంటి సేవా కార్యక్రమాలను ఆపాలని హుకుం జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలు నిలిపివేస్తే శిల్పా కుటుంబానికి వచ్చే నష్టం ఏమీ లేదని.. నష్టపోయేది పేద ప్రజలే అని గుర్తుంచుకోవాలన్నారు. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత కొత్తగా ఒక్క భవనాన్ని కూడా నిర్మించలేదని శిల్పా విమర్శించారు.

# రాజధానిని మార్చటం ఇక ఎవరి తరం కాదు:

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఇకపై రాజధానిని మార్చటం ఎవరి తరం కాదని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ టీడీపీ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఏవి ప్లాజా ఆవరణంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం పొందిన సంతోషంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న పార్లమెంటులో బిల్ ఆమోదం పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు.దాదాపు ఏడు సంవత్సరాలుగా మన రాష్ట్రనికి రాజధాని లేకుండా ఉండటం ఆవేదన కలిగించిందని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు .ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ బాబు చొరవతో రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎవరు మార్చలేని విధంగా పార్లమెంటులో బిల్లును ఆమోదం చేయించిన ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రికి మంత్రి లోకేష్ బాబుకు,ప్రధాని మోదీ కి, కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా కి ఏవీ సుబ్బారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలలో బీజేపీ నాయకులను మరియు జనసేన పార్టీ నాయకులను కలుపుకొని వెళతానని ఏవి స్పష్టం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది సూర్య నారాయణరెడ్డి ది నంద్యాల కమ్యూనికేషన్ కేబుల్ ఛానల్ మేనేజర్ ధనుంజయ రెడ్డి, టిడిపి నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఏవీ అభిమానులు పాల్గొన్నారు.



# ఇంకెన్నాళ్లు రాయలసీమను మోసం చేస్తారు...

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

నిత్యం కరువు, నిరుద్యోగంతో విలవిలాలడుతున్న రాయసీమ ప్రాంతాన్ని నిలువునా మోసం చేస్తూ కోస్తాలో అమరావతిని రాజధానికి చట్టభద్దత ఇవ్వడం రాయలసీమ కు చీకటి దినం అని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం ఓబులేసు యాదవ్ అన్నారు.శుక్రవారం కడప ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థుల తో కలిసి నిరసన చేయడం జరిగిందిఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ఇక్కడి కరువును చూసే ఈ ప్రాంతం అభివృద్ధికి శ్రీ భాగ్ ఒప్పందం ద్వారా సీమ లో రాజధాని ఏర్పాటు చేయాలనీ నిర్ణయించారు. దీని కోసం దశబ్దలుగా ఇక్కడి ప్రజలు ఉద్యమించారు. రాష్ట్ర విభజన సమయం లో కూడా రాజధాని కోసం ఏర్పాటు అయినా శివరామ కృష్ణ కమిటీ కూడా విజయవాడ చుట్టూ పక్కల 500 కి. మీ పరిధి లో రాజధాని ఏర్పాటు వద్దని నివేదిక ఇచ్చింది, అయినా కూడా కోస్తా నాయకుల ఆధిపత్యం లో అన్ని రాజకీయ పార్టీ లను లొంగదిసుకొని అక్కడే రాజధాని ఏర్పాటుకు చట్టభద్దత చేసుకున్నారు. మరి దేశంలోనే దారుణంగా వెనుకబడిన రాయలసీమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.రాష్ట్ర విభజన లో వున్నా రాజధాని, పోలవరం, ఎయిమ్స్ హాస్పిటల్, మెట్రో ట్రైన్ కేంద్ర విద్యాసంస్థలు, రైల్వే జోన్ ఇలా ప్రతిదీ కోస్తాకే పరిమితం అయ్యాయి. దీనికి రాయల సీమ నాయకులు కోస్తా నాయకుల చేతుల్లో కీలుబొమ్మలు అయిపోయారు. సిగ్గు లేకుండా అమరావతి రాజదానికి చట్ట బద్ధతే చేస్తే ఇక్కడ సంబరాలు చేసుకుంటున్నారు కానీ ఈ ప్రాంతంలోని సాగు నీటి ప్రాజెక్టులు, వాటికి నీళ్లు, ఇక్కడి పారిశ్రామికంగా అభివృద్ధి, మంచి విద్యా సంస్థలు పట్టవు.ఇంకా మధ్యలోనే ఆగిపోయిన కడప బెంగళూరు రైల్వే లైన్, కడప ఉక్కు పరిశ్రమ, అనంతపురం లోని సెంట్రల్ యూనివర్సిటీ ఇలా ప్రతిది అన్యాయానికి గురవుతుంటే ఇక్కడి నాయకులు కోస్తా ప్రాంతంలో రాజధాని సంబరాలు చేసుకొంటున్నారు. సీమ ప్రజలారా ఇలాంటి నాయకులను నిలదీస్తేనే ఈ ప్రాంతం బాగుపడుతుంది... సీమ అభివృద్ధి కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు నిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కేశవ, సీనియర్ నాయకులు మధు, నాయకులు సాయి, జస్వంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రము లో మజ్జిగ పంపిణీ...



మైలవరం,:-లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతివరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ కచేరి చావిడి వద్ద నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం బుధవారం మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ లకిరెడ్డి మురళీ కృష్ణ రెడ్డి (యూఎస్ఏ ) 51వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి తండ్రి ప్రవాస భారతీయులు లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. సుమారు 600 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శీలం వెంకట రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ కలసి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి గత ఏనిమిది సంవత్సరాలుగా వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని, పూర్వ విద్యార్థులందరి సహకారంతో ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంలో గూడూరు నాగిరెడ్డి కృషి చాలా గొప్పదని కొనియాడారు. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు మొదలగు కార్యక్రమాల సందర్భంగా గ్రామస్తులెవరైనా ఈ చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తుకొనేందుకు అవకాశం కలిపిస్తున్నామని, పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి,కు నాగి రెడ్డి అభినందించారు. మజ్జిగ పంపిణీ లో పి. గోపాల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం తో ప్రగతి బాట

**రాయచోటి, ఏప్రిల్03: (ఉదయం ప్రతినిధి)**



ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ప్రగతి బాట పట్టిస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ముమ్మరంగా పర్యటించారు . రామాపురం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూగాలివీడు మండలం కుమ్మరపల్లెలో గంగమ్మ జాతర సందర్భంగా మధుసూదన రాజు, తేజర్ల శ్రీనివాసరాజు గారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి స్థానికులతో ఆత్మీయంగా మాట్లాడి జాతర వేడుకల ఆనందాన్ని పంచుకున్నారు. సంప్రదాయ పండుగలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గాలివీడు మండలం దానం రెడ్డి గారి పల్లెలో ప్రమాదవశాత్తు కాలు విరిగిన లిసిద్ధారెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అలాగే అదే మండలానికి చెందిన బురుజుపల్లి గ్రామంలోని సురేందర్ రెడ్డి కూడా పరామర్శించి వారి యోగక్షేమాలు విచారించారు.ఈ సందర్భంగా వారు తెలుగుదేశం పార్టీ అభిమానులు కావడంతో, పార్టీపై ఉన్న అభిమానాన్ని గుర్తు చేసుకుంటూ ధైర్యం చెప్పి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రి తెలిపారు.గాలివీడు మండలం నడింపల్లి గ్రామంలో జరుగుతున్న అసర్ల జాతర సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లివెంకటయ్య ఏర్పాటు చేసిన విందులో పాల్గొని, ఆయనతో పాటు స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. వెంకటయ్య ఆతిథ్యాన్ని మంత్రి అభినందించారు.గ్రామీణ సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ జాతర వేడుకలు ఎంతో గొప్పవని పేర్కొంటూ, ప్రజలతో కలిసి ఆనందంగా గడిపారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.గాలివీడు మండలం నడింపల్లిలో వెలిసిన లిఅసర్ల గంగమ్మ తల్లిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ పూజారులు అందించిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో దేవిని ప్రార్థించి, ప్రజల సుఖశాంతి, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆశీస్సులు కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.చౌడేశ్వరి దేవి తిరునాళ్ల సందర్భంగా రాయచోటి టౌన్ కొత్తపేట రామాపురంలో తెలుగుదేశం పార్టీ వీరాభిమానీ బలరాం ఏర్పాటు చేసిన విందులో లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బలరాం కుటుంబ సభ్యులు అందించిన ఆతిథ్యాన్ని మంత్రి సాదరంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.రాయచోటి టౌన్‌లోని నాలుగు కుళాయిలు వద్ద రోడ్డు సమస్యను స్థానిక మహిళలు,ప్రజలు లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సమస్యను గమనించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్యను తక్షణమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# రవీంద్రారెడ్డి నివాసంలో అమరావతి ఆమోద బిల్లుకు సంఘీభావం తెలుపుతూ దీపోత్సవ కార్యక్రమం..

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**




ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం లభించిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా' దీపోత్సవం' జరపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పోరుమామిళ్ల పట్టణం లోని ఆయన నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ చారిత్రాత్మక విజయం పై సంఘీభావం తెలుపుతూ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అమరావతికి చట్టబద్ధత లభించడం ఐదు కోట్ల ఆంధ్రుల విజయమన్నారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా అని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను వేగవంతం చేస్తామని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం స్పష్టం చేయడం ఆనందంగా ఉందన్నారు.

# 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే

**తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ ప్రకటించారు.**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




రాష్ట్రంలోని పత్తి పొలాల నుంచి లండన్, పారిస్ వంటి అంతర్జాతీయ ఫ్యాషన్ నగరాల వరకు మన వస్త్రాలు విస్తరించాలని ఆకాంక్షించారు. పర్యావరణ హితమైన గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని, పెట్టుబడిదారులకు తెలంగాణ అత్యుత్తమ భాగస్వామిగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.
హైదరాబాద్ హెచ్ఐసీసీలో 13వ ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వస్త్ర రంగ భవిష్యత్తుపై రూపొందించిన ప్రత్యేక నివేదికను ఆవిష్కరించి, ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు.
?టెక్స్ టైల్ తెలంగాణ డీఎన్ఏలోనే ఉందని, ఇది కేవలం పరిశ్రమ కాదు..కోట్లాది మందికి జీవనాధారమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్, నారాయణపేట వంటి చేనేత కళలకు రాష్ట్రం పెట్టింది పేరని గుర్తు చేశారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, పత్తి ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న రాష్ట్రం వస్త్ర రంగంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తుందని వివరించారు. తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌తో రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని రేవంత్ రెడ్డి గారు వెల్లడించారు. ఐటీ, ఫార్మా రంగాల మాదిరిగానే టెక్స్‌టైల్ రంగానికి భూమి, విద్యుత్, వేగవంతమైన అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు, మహిళలకు అధునాతన శిక్షణ ఇస్తూ, తెలంగాణలో తయారైన దుస్తులు ప్రపంచమంతా ధరించేలా చేయడమే తమ ఆశయమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి తీర్మానిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం రూపొందించిన నేపథ్యంలో శ్రీ వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ గారు ర్యాలీ నిర్వహించారు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి ని తీర్మానిస్తూ భారత కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశంలో చట్టం రూపొందించిన నేపథ్యంలో పోరుమామిళ్ళ మండల విద్యా శాఖాధికారి శ్రీ అడపా కొండిశెట్టి గారి ఆధ్వర్యంలో శ్రీ వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఛైర్మన్ శ్రీ గుర్రం పుల్లప నాయుడు గారి సారథ్యంలో, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ర్యాలీ చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ కొండిశెట్టి గారు కేంద్ర ప్రభుత్వానికి మరియు గౌరవ పార్లమెంట్ సభ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగమాంబ స్కూల్ చైర్మన్ గుర్రం పుల్లపునాయుడు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.

**-జిల్లా రెవిన్యూ అధికారి మల్లికార్జునుడు కు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులకు తగు రక్షణ కల్పించడంతోపాటు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు కలెక్టర్ కార్యాలయ జిల్లా రెవిన్యూ అధికారి మల్లికార్జునుడుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం కడపలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడుకు యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులలో 50 శాతం మంది మహిళలే ఉన్నారన్నారు. మహిళా ఉపాధ్యాయులకు వారు పనిచేసే పాఠశాలల్లో అనేకచోట్ల కనీస సౌకర్యాలు కూడా లేవని, కొన్నిచోట్ల లైంగిక వేధింపులు, భద్రతా సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఇటీవల కాలంలో మహిళా ఉపాధ్యాయులపై అఘాయిత్యాలు చోటు చేసుకున్న సంఘటన సైతం ఉన్నాయని పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయుల పట్ల లైంగిక వేధింపులకు, అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సెలవులు వినియోగించుకోవడంలో కూడా మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని, ఒకపక్క కుటుంబ బాధ్యతలు, మరో ప్రక్క విధి నిర్వహణ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ శ్రమించి పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సంక్షేమానికి, రక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక టాయిలెట్స్, వాష్ రూమ్స్ నిర్మించాలని పేర్కొన్నారు. ఎమ్మార్సీల నుండి పుస్తకాలు, ప్రశ్నా పత్రాలు తీసుకురావడం, రైస్ ఇండెంట్ ఇవ్వడం లాంటి పనుల నుండి మినహాయింపు కల్పించాలన్నారు. మహిళా టీచర్ల భద్రత నిమిత్తం ఒక ప్రొటెక్షన్ సెల్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతి ఉన్నత పాఠశాలలో స్ట్రెస్ మేనేజ్మెంట్ కౌన్సిలర్ ను ఏర్పాటు చేయాలని, పిల్లల అనారోగ్యం, చదువుల నిమిత్తం మాత్రమే కాకుండా పెళ్లి అయిన బిడ్డలకు తీవ్ర అనారోగ్యం, శస్త్ర చికిత్స మరియు డెలివరీ సమయాలలో కూడా వినియోగించుకునే విధంగా చైల్డ్ కేర్ లీవ్ లో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు, అత్తమామల సంరక్షణకు సంవత్సరానికి 10 రోజులు పేరెంట్ కేర్ లీవ్ మంజూరు చేయాలని, జిల్లాస్థాయిలో ఉచిత న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. యుటిఎఫ్ వినతి పై జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# ఆర్ సి ఎం చర్చిలో గుడ్ ఫ్రైడే సంబరాలు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బి.మఠం మండల టౌన్ పరిధిలోని ఆర్.సి.యం చర్చి ప్రాంగణంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు విచారణ గురువులు ఫాదర్ రవిచంద్ర పాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫాదర్ సునీల్, ఫాదర్ జయరాజు హాజరై ప్రార్థించారు. ఈ కార్యక్రమం సందర్భంగా విచారణ యువకులు నటించిన యేసు సిలువ మార్గం సన్నివేశం ఆకట్టుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమాలు, మజ్జిగ, చల్లటి పానీయాలు విశ్వాసులకు పంపిణీ చేశారు.
ఆర్.సి.ఎం చర్చి లో భక్తి యుక్తంగా గుడ్ ఫ్రైడే కార్యక్రమం .

# వ్యాపార వ్యామోహంలో నశించిన మానవత్వం ప్రొద్దుటూరులో..శ్వేత..విషాదం.!

**కడప బ్యూరో (ప్రొద్దుటూరు) ఉదయం ప్రతినిధి**



మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు.. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు.. అని ప్రజాకవి ఆవేదన చెందినట్లుగానే.. నేటి సమాజంలో మనిషి తన తోటి మనిషిని హరించడమే లక్ష్యంగా సాగుతున్నాడు.. ధనార్జనే ధ్యేయంగా.. అక్రమ సంపాదనే పరమావధిగా భావిస్తున్న కొందరు మృగాళ్ల చేష్టలకు ప్రొద్దుటూరు పారిశ్రామిక వాడ..ఇండస్ట్రియల్ ఎస్టేట్..వేదికగా మారుతోంది.. పవిత్రమైన పాలను సైతం విషతుల్యం చేస్తూ.. పసిబిడ్డల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ కేటుగాళ్ల దుర్మార్గాన్ని చూసి సభ్య సమాజం నివ్వెరపోతోంది..
అంతర్లీనంగా సాగుతున్న అదృశ్య హననం
ప్రతిరోజూ సూర్యోదయాన్నే ఆత్మీయంగా అందుకునే ..బెడ్ కాఫీ.. వెనుక ఇంతటి దారుణం దాగి ఉందని ఏ ఇల్లాలు ఊహించి ఉండదు.. ఇంటి యజమాని ఆరోగ్యంగా ఉండాలని ఆ ఇల్లాలు ఇచ్చే ఆ తెల్లటి పాలలో మరణ శాసనం దాగి ఉంది.. కేవలం లాభాపేక్ష కోసం కొందరు కల్తీ వ్యాపారులు చేస్తున్న ఈ కుట్ర.. సామాన్యుల పాలిట యమపాశంగా మారుతోంది.. ఆవులను గేదెలను లక్ష్మీ స్వరూపంగా భావించే మన సంస్కృతిలో.. అవే మూగజీవాలకు మృత్యువును మేతగా వేయడం అమానుషం.. కుట్ర పూరిత కల్తీ పర్వం.. సుద్దపిండితో స్వార్థపు దందా.. పశువులకు సత్తువనిచ్చే తౌడు లో జరుగుతున్న ఈ కల్తీ ప్రక్రియ అత్యంత విచారకరం.. వ్యాపారులు తమ ఆదాయాన్ని పెంపొందించుకోవడానికి అనుసరిస్తున్న మార్గాలు ఇవి..రాసాయనిక మేళనం.. తౌడు బరువు పెరిగేందుకు అందులో ప్రమాదకరమైన సుద్దపిండి.. కాల్షియం కార్బోనేట్.. మరియు కృత్రిమ రసాయనాలను విచ్చలవిడిగా కలుపుతున్నారు..మూగజీవాల మూగరోదన.. ఈ కల్తీ మేతను తిన్న పశువుల జీర్ణవ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోంది.. అంతుచిక్కని వ్యాధులతో అవి కునారిల్లిపోయి.. అకాల మరణం చెందుతున్నాయి.. రైతులకు ఇది తీరని శోకాన్ని మిగిలిస్తోంది..మానవ ఆరోగ్యంపై దాడి.. ఈ కల్తీ పదార్థాల ప్రభావం పాలలోకి చేరి ఆ పాలను సేవించే గర్భిణులు.. పసిబిడ్డలు.. వృద్ధులు.. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు.. కిడ్నీ వ్యాధులు.. కాలేయ సమస్యలు ప్రొద్దుటూరు వాసులను పట్టిపీడిస్తున్నాయి..
విస్మరించబడిన బాధ్యత ..నిద్రపోతున్న అధికార యంత్రాంగం
ప్రొద్దుటూరులోని అనేక ప్రాంతాల్లో ఈ కల్తీ దందా వేళ్లూనుకుపోయినా.. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. అధికారుల పర్యవేక్షణ లోపం కల్తీ వ్యాపారులకు వరంగా మారింది.. దాడులు లేకపోవడం నామమాత్రపు జరిమానాలతో సరిపెట్టడం వల్ల ఈ దురాగతం నిర్విఘ్నంగా సాగిపోతోంది.
ప్రజా గర్జన..కల్తీ..రక్కసిని అంతం చేయాల్సిందే.!
మానవత్వం మచ్చుకైనా లేదు.. అన్న మాటను నిజం చేస్తూ సాగుతున్న ఈ రాక్షస క్రీడను అరికట్టాలని ప్రొద్దుటూరు పౌర సమాజం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తోంది..తక్షణ దాడులు.. ఆరోగ్య శాఖ మరియు విజిలెన్స్ బృందాలు వెంటనే రంగంలోకి దిగి గోదాములను సీజ్ చేయాలి.

# సర్పంచ్ పదవికి వీడ్కోలు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( బి కోడూర్ )**

మున్నెల్లి గ్రామ ప్రజలకు మీ సర్పంచ్ గా నేను అనగా మున్నెల్లి గురయ్య 02/04/2026 నా పదవి కాలం ముగిసింది,నా మీద నమ్మకంతో మీరు చూపిన అభిమానానికి, కృతజ్ఞత భావంతో మీకు సేవ కల్పించినందుకు నా మనసు పూర్తిగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.... మీ సేవకుడిగా మీకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం సేవ చేస్తూ.... సర్పంచ్ గా నేను ఏవైనా తప్పులు చేసి ఉంటే క్షమించమని మీ కుటుంబంలో ఒకడిగా నన్ను ఆదరించినందుకు నా శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తున్న...??గ్రామంలో త్రాగునీటీ సమస్య కోసం నా వ్యక్తిగత సమస్యగా నీటి సమస్య తీరుస్తానులినాకు పదవి లేకున్నా మా గ్రామప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తూనే ఉంటాను ప్రజల అందుబాటులో ఉంటాను గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే ఉంటే నా దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి వారి అవసరాలు తీరుస్తానని తెలియచేస్తున్నాను

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వారి బుద్ధి కుశలతను గుర్తిస్తూ ఒత్తిడి గురి కాకుండా అందరూ వారిని ప్రోత్సహించాలి. విద్యాసమానయకర్త బి ప్రతాపరెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి**



ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగాఏప్రిల్ 2వ తేదీన ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వారి బుద్ధి కుశలతను గుర్తిస్తూ 6 సెకన్ల నియమం పాటిస్తూ వారు ఒత్తిడికి గురి కాకుండా అందరు వారిని పోత్సహిస్తూ వారిలో జీవన నైపుణ్యాలు అభివృద్ధి అయ్యేట్లు చూడాలని సమ్మిళిత విద్యసమన్వయకర్త బి. ప్రతాప్ రెడ్డి కోరారు. అలాగే వనపర్తి భవిత కేంద్రంలో ఉన్న విద్యార్థులు సాయి, మణిదీప్ ల లోని నైపుణ్యాలను గుర్తించి చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ఎవీ శ్రీమతి వనజ శ్రీ ,×జు౼ా శ్రీమతి ఉమ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కె.యి శ్యాంబాబు.**



పత్తికొండ/తుగ్గలి/మద్దికేర:ఉదయం న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శామ్ బాబు అందజేశారు.శుక్రవారం రోజున నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పత్తికొండ నియోజకవర్గ వ్యాప్తంగా లబ్ధిదారులకు 14 లక్షల 92 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్ కు,ముఖ్యమంత్రి చంద్రబాబు కు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారని అన్నారు.పేదవాళ్లు అనారోగ్యానికి గురైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసి ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారన్నారు.ఆరోగ్య శ్రీ వర్తించని వారికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పై మంత్రి అసహనం....

**ఇరిగేషన్ పనుల అంచనాల తయారీలో అధికారుల అలసత్వం.**

**అధికారులు తీరు మార్చుకోవాలన్న మంత్రి నిమ్మల.**

**్ఆదివారంలోగా అంచనాలు సమర్పించాలని ఆదేశం.**



అమరావతి :-గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా కాకుండా, ఇరిగేషన్ అధికారులు తీరు మార్చు కోవాలని హెచ్చరించారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన మంత్రి నిమ్మల నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, వంటి పనులకు సంబందించిన అంచనాల తయారీపై సమీక్ష నిర్వహించారు. ఆయా పనులకు సంబందించి మార్చి 25వ తేదీలోపు నియోజకవర్గాల వారీగా అంచనాలు రూపొందించి పంపించాలని ఆదేశించినా, ఇప్పటి వరకు కొంత మంది చీఫ్ ఇంజనీర్లు సరిగా అంచనాలు సమర్పించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, మట్టి పూడిక తీత వంటి పనులు చేయడానికి ఏప్రియల్, మే, నెలలో మాత్రమే అవకాశం ఉంటుంది. ఆతరువాత ఖరీఫ్ సీజన్ మొదలైతే పనులు చేయడానికి అవకాశం ఉండదని, గతంలో ఏప్రియల్, మే నెలలో చేయాల్సిన పనులకు జూన్ లో అనుమతులు ఇచ్చేవారని, పనులు మొదలుపెట్టిన వెంటనే కాలువలకు నీళ్ళు వదిలేవారని, దీంతో పనులు సగంలోనే వదిలేయాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఇలా చేయడం వల్ల ఆయకట్టు చివరన ఉన్న పొలాలకు సాగు నీరందక రైతులు ఇబ్బందిపడాల్సి వస్తుందని, ఇలా గతంలో వ్యవహరించిన తీరులో కాకుండా ముందుగానే అంచనాలు రూపొందించి, ఆర్థిక శాఖ అనుమతులు పొందితే సీజన్ మొదలయ్యేలోగా పనులు కూడా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కావున నియోజకవర్గాల వారీగా పనులకు సంబందించిన అంచనాలను ఆదివారం సాయంత్రం లోగా పంపాలని సిఈలను ఆదేశించారు. గడువులోగా అంచనాలను పంపని అధికారులు సోమవారం అమరావతి సచివాలయంకు వచ్చి అంచనాలు ఎందుకు పంపలేకపోయారో సంజాయిషీ ఇచ్చుకోవలసి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు మంత్రి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యవసర పనుల కింద నిధులు విడుదల చేసి, కాలవల్లో పూడిక తీత, తూడు, గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులను చేయడం ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరందించగలిగామని తెలిపారు. గత 5ఏళ్ళ వైసిపి ప్రభుత్వ పాలనలో కనీస నిర్వహణ పనులు సైతం పట్టించుకోకపోవడంతో ఆయకట్టు చివరి ఎకరం వరకు నీరందక రైతులు ఇబ్బంది పడ్డారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. కావున అధికారులు నిర్లక్ష్యం వదిలి గడువులోగా ఇరిగేషన్ పనులకు సంబందించిన అంచనాలు సమర్పించి,

# సర్పంచ్ ఆరోపణలు అవాస్తవం...

**కొలిమిగుండ్ల ఏప్రిల్ 3 (ఉదయం న్యూస్):**

కొలిమిగుండ్ల మండలంలోని గోరుమానుపల్లె గ్రామంలో మార్చి 31 వ తేదీన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో గోరుమాను పల్లె టిడిపి నాయకుడు మూల రామేశ్వర్ రెడ్డి కొన్ని పనులకు సంబంధించి అక్రమంగా పేమెంట్స్ చేసి ఉన్నారని గ్రామ సర్పంచ్ రామాంజనేయులు సభలో ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ వీటిపై విచారణ చేపట్టగా గ్రామంలో చేసిన పనుల మేరకే యంబుక్కునందు రికార్డు చేసి బిల్లులు చెల్లించడం అయినదని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ తెలిపారు. గ్రామ సర్పంచ్ చేసిన ఆరోపణలు అవాస్తమని మండల అధికారులు పత్రికా ముఖంగా శుక్రవారం నాడు తెలిపారు.

# వైసిపి ఐడెంటి కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలి .

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం వైయస్సార్సీపి నాయకులకు కార్యకర్తలకు పంచాయతీ అధ్యక్షులకు తెలియజేయడమేమనగా వెరిఫికేషన్ కార్యక్రమాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని బ్రహ్మంగారిమఠం వైసిపి మండల అధ్యక్షుడు మేకల రత్నకుమారి యాదవ్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్
పార్టీ గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడానికి పార్టీ ఐడెంటి కార్డు ప్రవేశపెట్టడం జరిగింది. కనుక పార్టీ ఐడెంటి కార్డు కోసం వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతున్నది. ఇప్పటివరకు వెరిఫికేషన్ ప్రక్రియ 25% మాత్రమే జరిగినది మిగతా 75% వెరిఫికేషన్ ప్రక్రియ జరగలేదు. కనుక వెరిఫికేషన్ ప్రక్రియకు చివరి తేదీ ఈ నెల 10వ తేదీ కనుక మిగిలిన 75% వెరిఫికేషన్ ప్రక్రియ వివిధ పంచాయతీల అధ్యక్షులు అందరూ ఏ పంచాయతీకి సంబంధించిన అధ్యక్షుడు ఆ పంచాయతీకి వెరిఫికేషన్ ప్రక్రియ తొందరగా చేయాలని తెలియజేస్తున్నామని మేకల రత్నకుమార్ పేర్కొన్నారు.

# ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి





మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి..

మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.



మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి.












## ముఖం మెరుస్తుందట..

ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.

బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.

మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది. రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.

పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.

## ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ఫ్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బెర్లీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.









ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.

వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

## జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు..!

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాబ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, ఆశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.



ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.



ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.



వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.




కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.



షుగర్ ఫుడ్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.

కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.




# యూట్యూబ్‌లో దురంధర్-2

## ఫిర్యాదుతో తొలగించిన నిర్వాహకులు

బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్ 2' పైరసీ ఉచ్చులో చిక్కుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం.. యూట్యూబ్‌లో లీక్ కావడం కలకలం? రేపుతుంది. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా నడుస్తున్న ఈ సినిమా పూర్తి నిడివి గల పైరేటెడ్ వెర్షన్‌ను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యూట్యూబ్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేశారు. దీంతో మొబైల్ ద్వారా రికార్డ్ చేసిన దాదాపు 4 గంటల నిడివి గల ఈ వీడియోను అప్పటికే వేలాది మంది నెటిజన్లు వీక్షించారు. అయితే ఈ పైరసీ అప్‌లోడ్‌ను గమనించిన అభిమానులు వెంటనే సోషల్ మీడియా వేదికగా దర్శకుడు ఆదిత్య ధర్‌ను ట్యాగ్ చేస్తూ అలర్ట్ చేశారు. ఇక అభిమానుల నుంచి వచ్చిన సమాచారంతో చిత్రబృందం తక్షణమే రంగంలోకి దిగి, యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. ఆ పైరేటెడ్ లింక్‌ను విజయవంతంగా డిలీట్ చేసింది యూట్యూబ్. మరోవైపు ఈ పైరసీ అడ్డంకులు వలన సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం జోరు తగ్గలేదు. కేవలం రెండు వారాల్లోనే ఈ చిత్రంద

ప్రపంచవ్యాప్తంగా రూ. 1400 కోట్ల మైలురాయికి చేరువలో ఉంది. ఇప్పటికే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచి 'బాహుబలి 2' రికార్డులను సైతం అధిగమించింది. రణవీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, ఆర్ మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం ప్రస్తుతం రికార్డుల వేటను కొనసాగిస్తోంది.

# కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క



ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# రామాయణ టీజర్ 2న విడుదల

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ




దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బ్జడెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు.అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# వరుస సినిమాల్లో ప్రభాస్ బిజీ

ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



# ఓటిటిలోకి రాధిక తాయ్ కిళవి మూవీ

సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించి, సంచలన విజయం సాధించిన తమిళ చిత్రం 'తాయ్ కిళవి'. ఈ చిత్రం తాజాగా డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.75 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఏప్రిల్ 10 నుంచి ఈ చిత్రం 'జియో హాట్‌స్టార్' తో పాటు సింప్లీ సౌత్ అనే ఓటీటీలో ఒకేసారి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ డ్రామాను ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ తన సొంత నిర్మాణ సంస్థ 'శివకార్తికేయన్ ప్రొడక్షన్స్' పతాకంపై నిర్మించారు. 63 ఏళ్ల వయసులో రాధిక దాదాపు 5 గంటల పాటు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని మరీ పవునుత్తాయి అనే వృద్ధురాలి పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచారు. ఈ సినిమా కథవిషయానికి వస్తే.. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కథలో పవునుత్తాయి (రాధికా శరత్‌కుమార్) ఒక కఠినమైన వడ్డీ వ్యాపారి. అయితే ఊహించని విధంగా ఆమె పక్షవాతానికి గురై మంచాన పడుతుంది. ఆమె వద్ద 160 తులాల బంగారం ఉందనే వార్త తెలుసుకున్న ఆమె ముగ్గురు కొడుకులు వేర్వేరు ప్రాంతాల నుంచి హుటాహుటిన ఊరికి చేరుకుంటారు. ఆ బంగారాన్ని దక్కించుకోవడానికి వారు చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే కామెడీ మరియు ఎమోషన్స్‌తో ఈ సినిమా సాగుతుంది.

# విమర్శలను పట్టించుకోవడం మానేశా





**నిర్మాత కొణిదెల నీహారిక**

తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదురయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళు తో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' చేస్తుంటే 'కమిటీ కుర్రోళ్లు' లాంటి కథలు చేయచ్చు కదా.. ఇలాంటి వీఎఫ్ఎక్స్‌లు ఎందుకు అన్నారు. చిన్నచిన్న వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అని మరికొందరు అన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను. నిర్మాతగా ప్రతి సినిమా నుంచి నేర్చుకుంటూనే

ఉన్నాను. కొణిదెల కుటుంబం నాకు ఎంత ముఖ్యమో నా బ్యానర్ పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ కూడా అంతే ముఖ్యం అని నిహారిక అన్నారు.



# భార్య కోసం భలే ప్లాన్ చేసిన దళపతి విజయ్?

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టీవీకే పార్టీని స్థాపించి తమిళనాడు రాజకీయాల్లోకి ప్రవేశించారు. కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టీవీకే పార్టీని స్థాపించి తమిళనాడు రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఏప్రిల్‌లో జరగనున్న ఎన్నకల్లో భారీ స్థాయిలో బరిలోకి దిగుతున్నారు. తమిళనాట తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశం ఉండటంతో రానున్న రోజుల్లో విజయ్ కింగ్ మేకర్ అవుతాడని, తమిళ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తాడని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్న వేళ విజయ్ వైఫ్ సంగీత విడాకులు కోరుతే కోర్టు మెట్లెక్కడం సంచలనంగా మారింది. చెన్నై సమీపంలోని చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో సంగీత విడాకులు కోరుతూ పిటీషన్ దాఖలు చేయడంతో తమిళ రాజకీయాలు రసవత్తర మలుపు తిరిగాయి. అంతే కాకుండా విడాకులు కేసు విచారణ పూర్తయ్యే వరకు తనని విజయ్ నివాసంలోనే ఉండేలా అనుమతి ఇవ్వాలని మరో పిటీషన్ దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో సంగీత విడాకుల కేసుని ఆయుధంగా చేసుకుని విజయ్‌ని ఇరుకున పెట్టేందుకు అధికార, ప్రతి పక్షాలు విమర్శలు గుప్పించడం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. దీనికి తోడు విజయ్ నటించిన చివరి సినిమా -జన నాయగన్- సెన్సార్ వివాదంలో చిక్కుకుని ఇప్పటికీ రిలీజ్‌కు నోచుకోవడం లేదు. దీనికి తోడు త్రిషతో సంబంధాలు అంటూ రాష్ట్ర బీజేపీ నాయకుడు విమర్శలు చేయడం, ఆ విమర్శలకు బలాన్ని చేకూరుస్తూ విజయ్, త్రిష కలిసి చెన్నైలో జరిగిన ఓ నిర్మాత తనయుడి పెళ్లి రిసెప్షన్ వేడుకకు హాజరు కావడం తీవ్ర విమర్శలకు దారితీసింది. దీనిపై ఇండస్ట్రీ వర్గాలే బాహాటంగా విమర్శలకు దిగడం తెలిసిందే. ఇదిలా ఉంటే తన నుంచి విడాకులు కోరిన భార్య సంగీత కోసం భరణం కింద, తనకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తొద్దని విజయ్ పక్కాగా ప్లాన్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said
k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.